




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 17-5-2025 పేజీలు: 18





# కూటమిలో కల్లోలం..!

- డిప్యూటీ మేయర్ పదవీ కోసం పోటా పోటీ
- తమకే ఇవ్వాలంటూ పట్టుబడుతున్న జనసేన
- ససేమిరా అంటున్న టీడీపీ
- జనసేనకు పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తామంటూ మూర్తియాదవ్ లేఖ
- టీడీపీ నుంచి గంధం శ్రీనివాస్.. జనసేన నుంచి ఉషశ్రీ పేర్లు పరిశీలన
- ఏదేమైనా కాపు వర్గానికే పదవి?
- ఇరు పార్టీల మధ్య అగ్గిరాజేస్తున్న పోస్టు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

కూటమి పార్టీల్లో డిప్యూటీ మేయర్ పదవి కల్లోలం రేపుతోంది. ఒక్క పోస్టు కోసం ఇరు పార్టీల నేతలు జుత్తులు పట్టుకుంటున్నారు. తాడో పేడో తేల్చుకోడానికి సిద్ధపడుతున్నారు. డిప్యూటీ మేయర్ తమకే ఇవ్వాలని జనసేన గట్టిగా పట్టుబడుతోంది. కానీ టీడీపీ మాత్రం ఈ పోస్టులు వదులుకోడానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. దీంతో ఇరు పార్టీల మధ్య ఈ పదవి చిచ్చు పెట్టేలా ఉంది. ఈ నెల 19వ తేదీన ఎన్నిక జరగనుండగా.. ఇప్పటి వరకు ఈ పదవి ఎవరికి ఇవ్వాలన్న పంచాతీయ మాత్రం తేలడం లేదు. మేయర్ పీఠాన్ని టీడీపీ ఎగరేసుకు పోవడంతో డిప్యూటీ మేయర్ తమకు కేటాయించాలని జనసేన కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో రాజీనామా చేస్తామని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ శుక్రవారం పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు లేఖ రాయడం సంచలనంగా మారింది. దీనిపై టీడీపీ, జనసేన అధినాయకులు స్థానిక సభ్యులను ఎలా బుజ్జగిస్తారన్నది చర్చనాయాంశమవుతోంది.

### ముందు జనసేనకే అని..

అవిశ్వాస తీర్మానం నెగ్గిన వెంటనే ఈపదవి జనసేనకు కేటాయిస్తారని టాక్ వినిపించింది. టీడీపీ నుంచి పెద్దగా వ్యతిరేకత కనిపించలేదు. పాలకవర్గ పదవీ కాలం కేవలం 11 నెలలు మాత్రమే ఉంది. ఈ సమయంలో ఈ పదవిని వదులుకోకూడదని టీడీపీ కార్పొరేటర్లు కూడా గట్టి పట్టుదలతో ఉన్నారు. దీంతో ఈ పదవిని జనసేనకు ఇవ్వొద్దని టీడీపీ పెద్దలపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. అవసరమైతే రెండో డిప్యూటీ మేయర్ పదవిని కేటాయించాలని పట్టుబడుతున్నారు. అయితే జనసేన కార్పొరేటర్లు మాత్రం అందుకు అంగీకరించడం లేదు. ముందు అనుకున్న ఒప్పందం ప్రకారం డిప్యూటీ మేయర్ పదవిని (తరువాయి 2వ పేజీలో)

మధురవాడలో వీఎంఆర్డీఏ

# మరో మెగా ప్రాజెక్టు



- 87. 80 ఎకరాల్లో పీపీపీ పద్ధతిలో నిర్మాణం
- మెట్రో రైలు ప్రాజెక్టు పనులు ఆరు మాసాల్లో ప్రారంభం
- ప్రతిపాదిత ప్రాజెక్టు మెట్రో స్టేషన్‌కు 100 మీటర్ల దూరం
- క్రెడాయ్, నెరెడ్కో, అప్రెడా ప్రతినిధులతో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖ మహా నగర సమీపంలోని అత్యంత వేగంగా విస్తరిస్తున్న మధురవాడలో మరో భారీ ప్రాజెక్టును చేపట్టేందుకు వీఎంఆర్‌డీఏ అడుగులు వేస్తోంది. దాదాపు 87.80 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆధునిక గృహ సముదాయాన్ని నిర్మించబోతున్నట్టు (తరువాయి 2వ పేజీలో)

# డిప్యూటీ జనసేనకు ఇవ్వకపోతే రాజీనామా: మూర్తి యాదవ్




**విశాఖపట్నం, మే 16, మేజర్ న్యూస్:** విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించడంలేదని వస్తున్నా వార్తలపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మూర్తి యాదవ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు లేఖ వ్రాశారు. ఆ లేఖలో ఇప్పటికే మేయర్ పదవి టీడీపీ తీసుకుందని...డిప్యూటీ మేయర్ పదవి జనసేనకి కేటాయించాలని అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ లేఖ రాశానని మూర్తి యాదవ్ తెలిపారు. పార్టీలో తనను మినహాయించి అర్హత వున్నా వ్యక్తికి డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని పేర్కొన్నారు. జనసేనకు డిప్యూటీ మేయర్ పదవి వస్తే విశాఖ లోని రాష్ట్రంలోని పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జరుగుతున్న అన్యాయాన్ని సహించేది లేదని.. ఒకవేళ టీడీపీ డిప్యూటీ మేయర్ పదవి ఇస్తే జనసేన పార్టీని వీడనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని జనసేనకి డిప్యూటీ మేయర్ పదవి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


# పర్యావరణ సమతుల్యత పాటిస్తూనే పారిశ్రామికాభివృద్ధి: మంత్రి శ్రీనివాస్




(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

పర్యావరణ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూనే పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక నోవాటెల్ హొటల్లో శుక్రవారం జరిగిన సస్టైనబిలిటీ సమ్మిట్ – 2025లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ముఖ్యమంత్రి నిర్దేశాల మేరకు స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర సాధనలో కీలకంగా వ్యవహరిస్తున్నామని, దానికి (తరువాయి 2వ పేజీలో)

# పర్యాటక అభివృద్ధిలో భాగంగా స్టార్ హోటళ్ల ఏర్పాటు



## పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్

**విజయనగరం కలెక్టరేట్, మే 16, మేజర్ న్యూస్ :** జిల్లాలో భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రాంతానికి పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం వుందని, పర్యాటకుల వసతి కోసం అవసరమైన హొటళ్లు, రిసార్టుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ చెప్పారు. భోగాపురం ప్రాంతంలో నిర్మాణంలో వున్న ఏర్పాటు కానున్న పలు హొటళ్లు, రిసార్టులను పరిశీలించే నిమిత్తం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తో కలసి (తరువాయి 6వ పేజీలో)

## 93వ వార్డులో మేయర్ పీలా విస్తృత పర్యటన



**విశాఖపట్నం, మే 16, మేజర్ న్యూస్:** 93వ వార్డులో పారిశుద్ధ్య కార్మికుల పనితీరును మెరుగుపరచాలని, రోడ్లు, ప్రధాన కాలువల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని, భూగర్భ మురుగునీటి పారుదల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆయన 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి త్రివేణి వరప్రసాద రావు ( రాపర్తి కన్నా), జీవీఎంసీ అధికారులతో కలిసి జోన్ 8 లో, 93వ వార్డు నందు కృష్ణానగర్, విరాట్ నగర్, ప్రహల్లాదపురం తదితర ప్రాంతాల్లో విస్తృత పర్యటన చేశారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ కృష్ణానగర్ విరాట్ నగర్ ప్రహల్లాదపురం తదితర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను మేయర్ కు వివరించగా, మేయర్ మాట్లాడుతూ పగలు, రాత్రి పూట విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల విధులలో మార్పులను చేసి వార్డులో నిత్యం పారిశుధ్య పనుల పనితీరును మెరుగుపరచాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ .ఎన్. వి. నరేష్ కుమార్ కు ఆదేశించారు. కృష్ణానగర్, విరాట్ నగర్ లో ప్రధాన గెడ్డ, కాలువల మరమ్మతులను చేపట్టేందుకు అంచనాలను సిద్ధం చేయాలని, నివాసాలు పెరిగినందున పంచాయతీ కాలం నాటి రోడ్లు అయినందున చాలా చోట్ల రోడ్లు మరమ్మతులకు గురయ్యాయని స్థానికులు కోరగా వాటిని పరిశీలించి రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిస్తూ,అందుకు స్థానికులు కూడా సహకరించాలని మేయరు తెలిపారు. విరాట్ నగర్ లో గల స్మశాన వాటిక నందు మౌళిక సదుపాయాలను కల్పించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, ప్రహల్లాదపురంలో అసంపూర్ణంగా వున్న యు జి డి పనులను 15 రోజులలో పూర్తి చేసి ప్రతి ఇంటికి కనెక్షన్లను అందించాలని, పలుచోట్ల కాలువలు, కల్వర్ట మరమ్మతులను గమనించి వాటిని పరిశీలించి మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలని, సమీపంలోనున్న కమ్యూనిటీ హాల్ నందు మొదటి అంతస్తు నిర్మాణానికి ప్రతిపాదనలు చేపట్టాలని, కోనేరు అభివృద్ధి పనులను ప్రారంభం కాకపోవడం పై ఆరా తీస్తూ 25వ తేదీ నాటికి సంబంధిత కాంట్రాక్టర్ ప్రారంభించనట్లయితే ఆ పనిని రద్దుచేసి కొత్త టెండర్లను పిలవాలని కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్ ను మేయర్ ఆదేశించారు . అనంతరం వితంతు పింఛను మంజూరు చేయాలని ఒక వితంతువు కోరగా పరిశీలించి వెంటనే పింఛను అందించే ఏర్పాటు చేయాలని, 94వ వార్డు ఎస్ ఎస్ ఎస్ కొబ్బరి తోట నివాసితులు ఖాళీ స్థలంలో పార్కును మంజూరు చేయాలని వినతి పూర్వకంగా కోరగా వాటిని పరిశీలించి నివేదిక అందించాలని ఎసిపి శాస్త్రికి, జోనల్ కమిషనర్ హేమావతికి మేయర్ సూచించారు. పర్యటనకు హాజరైన సచివాలయాల కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రజలకు అందించవలసిన సేవలు అసంతృప్తిగా ఉన్నాయని చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని వారిని మేయర్ ఆదేశించారు. వార్డులలో ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలలో, అందించవలసిన సంక్షేమ పథకాలలో అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమావతికి మేయర్ సూచించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, మురళీకృష్ణ, సహాయ వైద్యాధికారి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు నాలుగు వినతులు

**విశాఖపట్నం, మే 16, మేజర్ న్యూస్::** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 04 వినతులు వచ్చాయని జీవీఎంసీ సిటీ ప్లానరు కె.ధనుంజయ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పిజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 04 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 02, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చు నన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కూటమిలో కల్లోలం..!

జనసేనకు కేటాయించాలని తెగేసి చెబుతున్నారు. ఆ పార్టీలో కూడా ఈ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది.

### గంధం వర్సెస్ పెద్దిశెట్టి

డిప్యూటీ మేయర్ పదవిపై పార్టీల అధినాయకులు తేల్చకపోవడంతో ఇరు పార్టీల్లోను ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇది టీడీపీ, జనసేన పార్టీలకు కొత్త చిక్కులు తెచ్చే పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. టీడీపీలో 10 మంది వరకు ఈ పదవి కోసం పోటీ పడుతుండగా.. జనసేనలో ఉన్న 14 మంది రేసులో ఉన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో జనసేన నుంచి గెలిచిన ముగ్గురితో పాటు వైసీపీ నుంచి వచ్చిన 11 మంది కూడా డిప్యూటీ మేయర్ పదవిని ఆశిస్తుండడం గమనార్హం. ఎవరికి వారు.. ఎవరి స్థాయిల్లో వారు.. సీనియర్ల ద్వారా అధినాయకుడి ఆశీస్సులు దక్కించుకోడానికి తెర వెనుక ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. అయితే ప్రధానంగా ఇరుపార్టీల నుంచి ఇద్దరి పేర్లు గట్టిగా వినిపిస్తున్నారు. టీడీపీ నుంచి 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావుకు డిప్యూటీ మేయర్ పదవి కట్టబెట్టాలని టీడీపీలో కొందరు కార్పొరేటర్లు భావిస్తున్నారు. మేయర్ పీలా శ్రీనివాస్ కూడా గంధం వైపే గట్టిగా మొగ్గు చూపిస్తున్నారు. అతడి పేరును ఇప్పటికే ప్రతిపాధించినట్లు సమాచారం. దీనిపై జనసేన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మేయర్‌గా టీడీపీ నేత ఉండడంతో డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పదవిని వదులుకునే ప్రసక్తే లేదని తెగేసి చెబుతున్నారు. జనసేనలో భీశెట్టి వసంతలక్ష్మితో పాటు పీతలమూర్తి యాదవ్, వైసీపీ నుంచి వచ్చిన ఉషశ్రీ, కందుల నాగరాజు, ఇండిపెండెంట్‌గా గెలిచి జనసేనలో చేరిన మహ్మద్ షాదిక్‌లు గట్టి ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే జనసేన ఎమ్మెల్యేలు మాత్రం ఉషశ్రీ పేరును ప్రతిపాధిస్తున్నట్లు సమాచారం.

### కాపుకే డిప్యూటీ మేయర్?

డిప్యూటీ మేయర్ పదవి విషయంలో జనసేన ఎమ్మెల్యేలు సామాజిక సమీకరణంతో పాటు మహిళా కార్డును సైతం తెరపైకి తీసుకువస్తున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి దించే యడంతో అతడి స్థానంలో అదే వర్గానికి చెందిన వారికి పదవిని అప్పగించాలని పట్టుబడుతున్నారు. టీడీపీ నుంచి గంధం శ్రీనివాస్ కూడా అదే వర్గానికి చెందడంతో జనసేన నేతలు మహిళా కార్డును ఉపయోగిస్తున్నారు. వైసీపీ సమయంలో మేయర్‌గా మహిళ ఉన్నారని, ప్రస్తుతం డిప్యూటీ మేయర్‌గా మహిళకు అవకాశం కల్పించాలని, అప్పుడే సమీకరణాలు బ్యాలెన్స్ అవుతాయన్న లాజిక్‌ను తీస్తున్నారు. ఎవరికి వారు ఈ పదవి కోసం పోటీ పడుతుండడంతో టీడీపీ, జనసేన అధినాయకులు కూడా దీనిపై ఏటూ తెల్చడం లేదు. ఒకటి, రెండు రోజుల్లో అధినేతల జోక్యంతో తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. రెండో డిప్యూటీ మేయర్ కె.సతీష్‌పై జూలైలో అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. అప్పటికి కేవలం 8 నెలలు మాత్రమే పదవీ కాలం ఉండడంతో ఈ పోస్టు కోసం మరెంత రచ్చ జరుగుతుందో వేచి చూడాలి మరి.

## మరో మెగా ప్రాజెక్టు




వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, మెట్రో పాలిటన్ కమిషనర్ విశ్వనాధన్‌లు ప్రకటించారు. విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసే దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా శుక్రవారం వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో క్రెడాయ్, నారెడ్కో, అప్రెడా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఈ నూతన ప్రాజెక్టు చర్చకొచ్చింది. మధురవాడలో ఉన్నటువంటి 87.80 ఎకరాల భూమిని ప్రైవేట్ అండ్ పబ్లిక్ పద్ధతిలో సంయుక్తంగా అభివృద్ధి చేసేందుకు గల అవకాశాలను వివరించారు. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగపూర్ నుంచి విశాఖపట్నం వరకు బీచ్ కారిడార్ ను అభివృద్ధి చేసేదిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల కారణంగా, ఇప్పటికే డబల్ డెక్కర్ మోడల్ లో డీపీఆర్ సిద్ధం అయిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే విశాఖ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్ట్ పనులు వచ్చే 3 నుండి 6 నెలల వ్యవధిలో ప్రారంభమై వచ్చే మూడున్నరేళ్ళ కాలంలో పూర్తి అవుతాయని వివరించారు. అలాగే ప్రతిపాదిత భూమి కన్వెన్షన్ సెంటర్ల, హాస్పిటాలిటీ, రెసిడెన్షియల్, కమర్షియల్, ఎంటర్టైన్మెంట్ తదితర నిర్మాణాలకు అనువుగా ఉన్న ప్రదేశమని, మెట్రో స్టేషన్ కు కేవలం 100 మీటర్ల దూరంలోనే ఉందని వివరించారు. పైగా ఈ భూమి నగరంలోని ముఖ్యమైన రహదారులతో అనుసంధానమై ఉండడం కలిసొచ్చే అంశంగా పేర్కొన్నారు. డేటా సిటీ ఆఫ్ సౌత్ కాపులుప్పాడకి 1 కిలో మీటర్ దూరంలో ఉండడం, ఆ సమీపంలోనే ఐటీ సిటీ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువలో ఉండడం ఈ భూమికి అదనపు ఆకర్షణగా తెలిపారు. దేశంలోనే విశిష్ట స్థానం కలిగిన విశాఖపట్నానికి రాబోయే కాలంలో అభివృద్ధి పరంగా ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఈనెల 23న హైదరాబాదులో, 30న బెంగళూరులో ఈ భూమికి సంబంధించి వీఎంఆర్‌డీఏ రోడ్ షో నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు, ప్రణాళికాధికారులు వేంకటేశ్వర రావు, అరుణవల్లి, చామంతి, మౌనిక, క్రెడాయ్, నారెడ్కో, అప్రెడా ప్రతినిధులు పాల్గొన్నారు

## పర్యావరణ సమతుల్యత పాటిస్తూనే పారిశ్రామికాభివృద్ధి: మంత్రి శ్రీనివాస్

అనుగుణంగా ప్రతి మూడో శనివారం పరిసరాల పరిశుభ్రతను చేపడుతున్నామని వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకునే విధంగా అడుగులు వేస్తున్నామని తెలియజేశారు. వాతావరణ సమతుల్యతను పాటిస్తూ అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటించారు. దానిలో భాగంగానే 4.0 ఎంఎస్ఎంఈ పాలసీని రూపొందించామని, ఒన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ప్రెన్యూర్ కాన్సెప్ట్ కు ప్రాధాన్యత ఇస్తూ తగిన సహాయ, సహకారాలు అందిస్తున్నామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతున్నామని మంత్రి గుర్తు చేశారు. సోలార్, పంప్డ్ ఎనర్జీ, బయో ఇంధన వనరులతో కూడిన 20 గిగా వాట్ల విద్యుత్ ఇంధన వనరుల ఉత్పత్తికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీ, సస్టైనబిలిటీ డెవలప్మెంట్, పర్యావరణ హిత తదితర ఉద్దేశాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వర్ణాంధ్ర- 2047 సాధనకు అవిరళ కృషి చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. విశాఖ నగరం అనేక విశిష్టతలు కలిగి ఉందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఈ నగరం దిక్సూచిగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభివర్ణించారు. రాష్ట్రంలోనే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో, జీడీపీ రేషియోలో కూడా విశాఖ కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సువిశాలమైన తీరం, ఉత్పాదకత కలిగిన మావన వనరులు ఉన్నాయని గుర్తు చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి, పాలసీలకు అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, ధాన్ ఫౌండేషన్ సహాయంతో ఇప్పటికే పలు పనులు చేశామని గుర్తు చేశారు. తీర ప్రాంత రక్షణకు, అర్బన్ ఫ్లడ్ మేనేజ్మెంటుకు తగిన చర్యలు చేపడుతున్నామని, సుమారు రూ.200 కోట్లతో వివిధ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ను నెలకొల్పామని తెలిపారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రీన్ విశాఖ మిషన్ లో భాగంగా మిలియన్ మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామని, గ్రీన్ కవరేజ్ 28 నుంచి 33 శాతానికి తీసుకెళ్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పచ్చదనం పెంపులో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేస్తామని, ప్రతి ఒక్కరి చేతా మొక్కలు నాటిస్తామని చెప్పారు. దీనిలో పోర్టు, హెచ్పీసీఎల్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నామని గుర్తు చేశారు. రానున్న మూడు నాలుగు సంవత్సరాల్లో అద్భుతమైన మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు. సర్ణాంధ్ర -2047 సాధనలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పలు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో సీఐఐ ప్రతినిధులు గన్నమనేని మురళీ కృష్ణ, ఎస్. నరేంద్ర కుమార్, డా. పి. రాంబాబు, థాకూర్ ఎస్. పెర్వానీ, నారాయణరాజు తదిరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కర్రీ సాయికృష్ణ



**మునగపాక, మే 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ శుక్రవారం అమరావతి సెక్రటేరియట్ లో ఉన్న సీఎం క్యాం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ను మర్యాదకపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు, నియోజకవర్గము, పార్లమెంటు పరిధి పార్టీ సభ్యత్వాలు, కూటమి ప్రభుత్వంపై అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో ప్రజల ఆదరణ పెరిగిందని, ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురంలో పలు కంపెనీల స్థాపనకై , అనకాపల్లి టు అచ్చుతాపురం రోడ్డు విషయంపై సుదీర్ఘంగా చర్చించారు.

## కస్తూర్బా పాఠశాలలో అదనపు గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, మే 16, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలము, మూసాయిపేట గ్రామములో గల కస్తూరిబా గాంధీ బాలిక నందు జూనియర్ కళాశాల అధనపు వసతులు కల్పన.అంచనా విలువ : 168.03 లక్షలు శంఖుస్ధాపన చేసిన ఎమ్మెల్యే. మరియు కంప్యూటర్ ల్యాబ్ 18,50, 000.ప్రారంభించిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. జనసేన టిడిపి బిజెపి నాయకులు తదులు పాల్గొన్నారు.

## రైతుల భూముల్లోకి అధికారుల దూకుడు

**: నోటీసు లేకుండా సర్వే దాడి!**



**అచ్చుతాపురం, మే 16, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం: బార్క్ రోడ్ నుంచి మేకరాశి హిల్స్ బార్క్ కోటర్స్ వరకు 60 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం కోసం ఏపీఐఎస్సీ అధికారులు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా రైతుల భూముల్లోకి అనధికారంగా చొరబడి సర్వే చేయడానికి ప్రయత్నించారు. ఈ సర్వేలో జియోకాన్ సర్వేయర్లు, విఆర్ఓ పాల్గొన్నారు. రైతులకు ముందస్తు సమాచారం లేకుండా చేపట్టిన ఈ చర్యపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి, నోటీసులు ఇవ్వడం, భూమి విలువలు నిర్ణయించడం వంటి ప్రమాణాలు పూర్తయిన తర్వాతే సర్వే చేయాలని డిమాండ్ చేశారు.రైతులు తమ హక్కులను కాపాడుకోవాలని మరియు ఈ విధమైన అనధికార చర్యలకు తీవ్రంగా తగిన శిక్షలు విధించాలని కోరుతున్నారు. ఈ పరిణామాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తునారు.

## దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు

**: వైద్యాధికారి హారిక**



**పరవాడ, మే 16, మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమల ద్వారా మలేరియా ఫైలేరియా డెంగీ చికెన్ గున్యా మెదడు వాపు జికా వంటి వ్యాధులు యాపిస్తాయని అన్నారు. మన ఇంటి పరిసరాలలో సాధారణంగా అనాపిలీస్, క్యూలెక్స్, ఏడీస్, ఆర్మీజరీస్ అనే దోమలు పెరుగుతాయి. డెంగ్యూ అనేది వైరల్ జ్వరము ఎడీస్ అనే దోమకాటు వలన వ్యాపిస్తుంది. డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైన వ్యాధి. ఈ దోమ ద్వారా డెంగ్యూ వ్యాప్తి చెందుతుంది. తలనొప్పి కంటి వెనుక భాగంలో నొప్పి కండరాల నొప్పులు జుట్టు ఊడిపోవడం చర్మము పై గుండ్రటి ఎర్రని మచ్చలు మొదలగునవి డెంగ్యూ లక్షణాల్లో ముఖ్యమైనవి. డెంగ్యూ వ్యాధి రాకుండా దోమ తెరలు కట్టు కోవడం వలన పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవ లేకుండా చూసుకోవడం వలన డెంగ్యూ వ్యాధి చాలా వరకు అరికట్టవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్. జయశ్రీ కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. ఎస్. ఎస్ సాయిరాం పి.హెచ్. ఎన్.జానకిరామన్,ఆప్తాల్మిక్ ఆఫీసర్ వెంకటరావు, స్టాఫ్ నర్స్ చైతన్య, ఫార్మసిస్ట్ విజయ కుమారి, ఎల్. టి అన్నపూర్ణేశ్వరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాతా,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి

**- ప్రజల నమ్మకం పొందేలా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలి**

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లిప్రతినిధి, మే 16, మేజర్‌న్యూస్:** జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజాసర్వే, మాతాశిశుమరణాలు, వ్యాదినిరోదకటీకాలు, మలేరియా, డెంగ్యూ తదితర అంశాలపై వెద్యాదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తదుపరి సమీక్షా సమావేశానికి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు. నూతన దంపతులు, గర్భిణీ స్త్రీలు, శిశువుల రిజిస్ట్రేషను సక్రమంగా నమోదుచేయాలని తెలిపారు. హైరిస్క్ కేసులు, బరువుతక్కువగల పిండాల కేసులపై ప్రత్యేక శ్రద్ద వహించాలని, వారికి పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, హైరిస్కు గల కేసులను ముందుగానే ఆసుపత్రులకు తరలించి మాతాశిశు మరణాలను కంట్రోల్ చేయాలని తెలిపారు. గ్రామాలలో ఆశ, ఎ.ఎన్.ఎం. వర్కర్లు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కువగా సిజేరియన్ నిర్వహిస్తున్న ఆసుపత్రుల వివరాలు తీసుకోవాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ కేసుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, కేసులు నమోదెట్కన సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషను నిదులను ఆసుపత్రులు పూర్తిస్థాయిలో వినియోగిం చుకోవాలని తెలిపారు. 104 వాహనాల ద్వారా అందిస్తున్న సేవలన్నీ ప్రజలకు సక్రమంగా అందేలా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి ఎం. శాంతిప్రభ, డిప్యూటీ డిఎంహెచ్ ఒ డా. వీరమణ, డిఐఒ డా. చంద్రశేఖర్ దేవ్, డి.పి.ఎం.ఒ. డా. ప్రశాంతి, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ కాలువలు గ్రోయన్ల రిపేర్లకు నిధులు మంజూరు

**- ఇరిగేషన్ కాలవల ఆక్రమణలపై అధికారులు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే కొణతాల**

**అనకాపల్లి ప్రతినిధి, మే 16, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇరిగేషన్ అధికారులు,నీటి సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాలకవర్గం సభ్యులు మరియు జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ అధికారులుతో కలిసి గుండాల జంక్షన్ వద్ద ఉన్న శంకరం సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. మాజీమంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నీటి సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్, డైరెక్టర్లు అధికారుల సూచనలతో గ్రోయిన్లు, పంట కాలువలు రిపేర్లకు మంజూరైన నిధులతో పనులు ప్రారంభించాలని అన్నారు. మన ప్రాంతంలో ఉన్న ఇరిగేషన్ కాలువలకు, గ్రోయిన్స్‌కు గత కొంతకాలంగా నిధులు కేటాయించకపోవడం,నిర్లక్ష్యం వహించడం వలన మన ప్రాంతంలో రైతులకు ఎంతో అవసరమైన కాలువలు పుడికిపోయి అక్రమలకు గురయ్యా యని ఇప్పుడు వాటిని రీ సర్వే చేసి కాలువలో సాగునీరు పారే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనకాపల్లి మండలం, కశింకోట మండలం లో వున్నా ఓ అండ్ ఎం పనులు కింద డిసిల్టింగుకి నీటి సంఘాల ద్వారా కాలువలు చెరువులు అభివృద్ధికి నిధులు కసింకోట కాశీ మధుం ఛానల్ కి తొమ్మిది లక్షలు, పేరంటాలపాలెం ఛానల్‌కి ఆరు లక్షలు, సీతానగరం ఛానల్ కి 10 లక్షలు, తగరంపూడి ఛానల్ కి 10 లక్షలు, వెదురుపర్తి ఛానల్‌కు ఆరు లక్షలు, తుమ్మపాల ఛానల్ కి 10 లక్షలు, మాకవరం ఎర్రి నాయుడు ఛానల్ కి 10 లక్షలు, సంతపాలెం వీరన్న ట్యాంకుకు 10 లక్షలు, సిహెచ్ఎన్ అగ్రహారం ధర్మసాగరం ట్యాంకుకు 10 లక్షలు, బట్లపూడి ఎరకన్న దొర ట్యాంక్‌కు 10 లక్షలు, రేబాక వూర ట్యాంకుకి తొమ్మిది లక్షలు,మొత్తం కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయిఅని అన్నారు. అదేవిధంగా అనకాపల్లి పట్నం జీవీఎంసీ పరిధిలో ఉన్న 11 మురుగు నీరు కాలవులలోండి సిల్టింగ్ చేయటనికి 50,25000 రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి అని అన్నారు. పులి కాలవ 28లక్షలు, వెదుళ్ల గడ్డ సిహెచ్ ఎన్ అగ్రహారం 29లక్షల ముప్పది వేలు, పొతుకొండ గెడ్డ కొండుపాలెం గ్రామంకు 18లక్షల 20 వేలు,కొప్పాక గ్రామం గైరమ్మ గెడ్డకి



6లక్షలు, దిబ్బపాలెం గ్రామం చెర్లోపల్లి ఛానల్ కు 9.95లక్షలు, అనకాపల్లి టౌన్ చెర్లోపల్లి ఛానల్ కు 9.90లక్షలు, తుమ్మపాల గ్రామమం ఎల్లయ్య ఛానల్ కు 9.95 లక్షలు, అనకాపల్లి టౌన్ ఎల్లయ్య ఛానల్ కు 10లక్షలు, మొత్తం కోటి ముప్పై ఏడు లక్షలు నిధులు మంజూరు అయ్యాయి అనీ అన్నారు. తక్షణమే వీటికి పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువలు నీటి వనరులు అక్రమ గురైతే రాబోయే రోజుల్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారితో పాటు నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉష్ణతాపం నివారణకు బాడంగి గురుకులంలో అవగాహన కార్యక్రమం: ఎంపీడీవో



బాడంగి, మే 16, మేజర్ న్యూస్: స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉష్ణతాపం నివారణకు అవగాహన కల్పించే కార్యక్రమం ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమం లో మండలంలో గల గౌరవ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలని దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల్లో "దూ ఇట్ యూవర్ సెల్ఫ్" భావనను పెంపొందించేదుకు మెయిన్ రోడ్డు మీదుగా భారీర్యాలీ నిర్వహించబడుతుంది. అనంతరం సి హెచ్ సి ప్రాంగణం మరియు రెసిడెన్షియల్ స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుంది. ఇదే తరహా కార్యక్రమాలు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర మిషన్లో భాగంగా, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా జరుగుతుందని. ప్రజలు పెద్ద సంఖ్యలో దీని లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల అభివృద్ధి అధికారి పిలుపునిచ్చారు.

## చెత్తను వేస్తున్న మద్యం షాపులపై చర్యలు తీసుకోండి: రామలక్ష్మి



బొబ్బిలి,మే 16: మేజర్ న్యూస్: మద్యం షాపులు వద్ద ఉన్న చెత్తా చెదారాలను తొలగించాలని సిబ్బందిత షాపులపై చర్యలు తీసుకోవాలని సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మస్టరు కార్యాలయం ను పరిశీలించారు. అనంతరం ఎన్టీఆర్ బొమ్మ జంక్షన్, పూల్ బాగ్ మరియు జంగాల శివాలయం ఏరియాలలో పర్యటించారు. అలాగే మస్టర్ కార్యాలయానికి హాజరై సిబ్బంది యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ బొమ్మా జంక్షన్ వద్ద ఉన్న కాలువ కూడుకుపోయినట్టుగా గుర్తించి దానిని వెంటనే తొలగించి నీరు పారే విధంగా చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. అక్కడ ఉన్న వైన్ షాప్ వారు చెత్తను ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వేస్తున్నట్టుగా గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. తదుపరి జంగాల శివాలయం వద్ద ఉన్న పురపాలక సంఘానికి చెందిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రామభద్రపురం, మే 16 మేజర్. న్యూస్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.నారాయణ రావు సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శ క్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు ఫేక్కాల్ చేసి ఓటీపీలు చెప్పమన్నా, బ్యాంకు అకౌంట్లు చెప్పమన్నా చెప్పకూడదని తెలిపారు. అలాగే బ్యాంకుల అధికారులమని చెప్పి మోసాలు చేస్తున్నారని, వీటిపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే మద్యంతాగి వాహనాలు నడిపే వారికి అపరాధ రుసుం కింద రూ.10వేలు చెల్లించాలని, దీనివలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాదాలు పాటించాలని తెలిపారు. మహిళలపై దాడులు చేసిన వారిపై కఠినమైన సక్షన్లు విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి



చీపురుపల్లి మే 16 మేజర్ న్యూస్: సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని అందులో భాగంగా నిర్వహించే రక్తదాన శిబిరంను విజయవంతం చెయ్యాలని టిడిపి జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పిలుపునిచ్చారు. ఈ నెల 20న జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలకు సంబందించిన పోస్టర్ ను శుక్రవారం ఆయన తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా దాతలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమాజ సేవలో టీం తారక్ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారన్నారు. టీం తారక్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలకు యువత అందరు మద్దతుగా నిలవాలిని కోరారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ సభ్యులు మేకర షణ్ముఖ రావు, ఇజ్జాడ అప్పలనాయుడు, నాగులపల్లి నారాయణ రావు, మొసలకంటి లక్ష్మణ రావు, కుమిలి ప్రసాద్, మణికంఠ సురేష్, భాస్కరరావు, ఆది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



విజయనగరం కలెక్టరేట్, మే 16, మేజర్ న్యూస్: సోమవారం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. బొబ్బిలి మున్సిపల్ చైర్మన్, కొత్తవలస మండల కో ఆప్షన్ మెంబర్, గరివిడి మండలం సారిపల్లి ఉప సర్పంచ్ పదవులకు ఈ నెల 19 న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఆథరైజ్డ్ అధికారుల తో జె సి తన ఛాంబర్ లో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అవసరమగు భద్రతా ఏర్పాట్లను, వీడియోగ్రఫీ, వెబ్ కెమెరాల ఏర్పాటు మీడియా కవరేజ్, పార్టీ విప్ అనుసరణ, ఓటింగ్ పద్ధతులు అనుసరించాలని, ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.పి.ఓ వెంకటేశ్వర రావు, బొబ్బిలి మున్సిపల్ కమీషనర్ , ఇతర ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## మార్కెట్ కమిటీ సారధి పై ఊరిస్తున్న ఆశలు

### సారధి పదవి ఎవరిని వివరించెదనో...




పూసపాటిరేగ, మే 16, మేజర్ న్యూస్: పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం సారధి పదవిపై ఆశలు రేకెత్తిస్తూనే ఉన్నాయి. మొదటిలో జనసేన పార్టీకి చెందిన చల్లవాని తోట సర్పంచ్ వరలక్ష్మి భర్త పతివాడ శ్రీనివాసరావుకు ఈ పదవి వస్తుందని నామినేటె పదవుల మొదటి రెండు జాబితాలోను లేకపోవడంతో ఆశించి భంగపడ్డారు. జనసేన నాయకుడు పతివాడ శ్రీనివాసరావుకి ఇస్తే అందుకు తాము పూర్తిగా విరుద్ధమని, ఈ పదవి తమ పార్టీకే దక్కాలంటూ కూటములో ఉన్న తెదేపాకు చెందిన నాయకులు పూర్తిగా వ్యతిరేకించారు. అప్పట్లో తెదేపాకు చెందిన భాగాపురం మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతీ సత్యనారాయణ తో పాటు పూసపాటిరేగ మండలానికి చెందిన మరో నాయకుడు కొణతాలు గోపి కూడా పోటీ పడ్డారు. తెదేపాకు చెందిన డైరెక్టర్ల జాబితా అధిష్టానానికి ఇవ్వకపోవడంతో ఈ పదవి పతివాడ శ్రీనివాసరావుకు వస్తుందని ఆశించి నిరాశపరిచినట్లు అయింది. తాజాగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న నామినేటె పదవులను అన్నింటినీ జూన్ 12లోగా భర్తీ చేస్తానంటూ సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నోటు మాట ముందే రావడంతో మళ్లీ మార్కెట్ కమిటీ సారధి పదవిపై పలువురు ఆశావాదులకు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. ఇప్పటివరకు జనసేన కు చెందిన ప్రతివాడు శ్రీనివాసరావు, భోగాపురం తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ తో పాటు పూసపాటిరేగ మండలానికి చెందిన మరో తెదేపా నాయకుడు పసుపులేటి గోపి వీరితో పాటు నెల్లిమర్ల తెదేపా పార్టీ అధ్యక్షుడు గేదెల రాజారావు, డెంకాడ మండలానికి చెందిన జిల్లా పద్మావతి కూడా ఈ పదవిపై పోటీ అధికమైంది. ఈ పదవిపై ఎవరు ప్రయత్నాలు వారు సాగిస్తూనే పదవి తమకే వస్తుందంటే తమకే వస్తుందంటూ ఆశలు వారిలో రేకెత్తిస్తున్నాయి. కూటమి ప్రభుత్వ ధర్మం లో భాగంగా ఎమ్మెల్యే జనసేన చెందిన వారు ఉండడంతో తెదేపాకే మార్కెట్ కమిటీ సారధి ఉండాలని నెల్లిమర్ల తెదేపా నాయకులు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్యే లోకం నాగమదివి మాత్రం సారధి పీఠాన్ని జనసేన తరపున పతివాడ శ్రీనివాసరావుకే భరించే విధంగా మద్దతు పలుకుతూ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే నెల్లిమర్ల నియోజకవర్గం కూటమిలో జనసేన ఎమ్మెల్యేకు గాని నియోజకవర్గ తెదేపా నాయకులు గాని పడటం లేదు. ఎమ్మెల్యే అయ్యేక లోకం నాగ మాధవి తమను పట్టించుకోవడం లేదంటూ తెదేపా నాయకులు ప్రభుత్వ అధికార కార్యక్రమాలకు దూరంగా ఉంటుండగా, కావాలనే ప్రభుత్వ అధికారి కార్యక్రమాలకు తెదేపా నాయకులు దూరంగా ఉంటున్నారంటూ కూటమిలో ఉన్న తెదేపా నాయకులు, జనసేనకు చెందిన ఎమ్మెల్యే లోకం నాగమధుడు ఒకరు పై ఒకరు నిందారోపణలు చేసుకుంటున్నారు. మరి కూటములో ఉన్న ఇరు పార్టీలకు చెందిన వారి మధ్య మనస్పర్ధలు తారాస్థాయికి చేరిన వేళ మార్కెట్ కమిటీ సారధి పదవి ఆశావాహుల్లో ఎవరికీ వరించేనో వేచి చూడాల్సిందే మరి.

## శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనుల అడ్డగింత



నెల్లిమర్ల, మే 16, మేజర్ న్యూస్: నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ ఎ తారక్ నాథ్ పై టీడీపీ, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 9వ వార్డు పరిధిలోని ప్రధాన రహదారిలో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను అడ్డగించారు. తాము వద్దని చెప్పినా ఎలా చేపడతారని నిలదీశారు. దీంతో కమిషనర్ కు, కౌన్సిలర్లకు మధ్య పెద్ద వాగ్వాదం చోటుచేసుకుంది. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిషనర్ ఎ తారక్ నాథ్ ఆధ్వర్యంలో నెల్లిమర్ల పట్టణంలోని తొమ్మిదో వార్డు పరిధిలో ప్రధాన రహదారిలో ఉన్న మురుగునీటి కాలువల్లో పూడికలు తీయించే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అదే సమయంలో కౌన్సిలర్లు బూర సుజాత, కారుకొండ కృష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కౌన్సిలర్ ప్రతినిధి చిక్కాల రవి, బైరెడ్డి కళ్యాణ్ తదితరులు పనుల వద్దకు చేరుకున్నారు. పనులను అడ్డగించారు. కమిషనర్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వద్దని చెప్పినా పూడికతీత పనులు ఎలా చేపడతారని ధ్వజమెత్తారు. వెంటనే పనులు నిలిపివేయాలన్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్పందించిన కమిషనర్ కాలువల్లో కేవలం పూడికలు మాత్రమే తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. కాలువపై పలకలు తొలగించవద్దని చెప్పారు.




## ఎన్టీఆర్ హౌసింగ్ గృహాలు పూర్తి చేయాలి



**పలాస, మే 16, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ హౌసింగ్ ఇంటి నిర్మాణాలు లబ్ధిదారులకు వెంటనే పూర్తి చేయాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘానికి సంబంధించి "మన ఇల్లు మన గౌరవం" ఎన్టీఆర్ హెూసింగ్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ గృహనిర్మాణ లబ్ధిదారులందరూ తక్షణమే ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రామారావు లబ్ధిదారులను కోరారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ప్రభుత్వం అడిషనల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ (ఏఎఫ్ఏ) గా ఇచ్చిన ఆర్థిక సహాయంతో తక్షణమే ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని,అదే రకంగా స్టేజ్ అప్డేషన్లను కూడా కొనసాగించాలని కోరారు.ఇప్పటికే ఆయా లేఔట్లలో అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించిందని,అందువలన ఈ నెలాఖరులోపు అన్ని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని,లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం ఏఎఫ్ఏ రికవరీ మరియు మంజూరు చేసిన ఇళ్లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్.కె.పురం హౌసింగ్ లేఅవుట్ స్పెషల్ ఆఫీసర్,హౌసింగ్ ఏఈ,సచివాలయాల మౌలిక వసతుల కల్పనా కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన
## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, 16 మే, మేజర్‌న్యూస్:** పోలాకి మండలంలో అభివృద్ధి కార్యక్రమలు ప్రారంభోత్వంలో భాగంగా విచ్చేశిన శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి కి ఘన స్వాగతం ఫలికిన మండల, నాయకులు, కార్యకర్తలు. అనంతరం ఏర్పాటు చేసిన గంగివలస కేజీవీపి విద్య కళాశాలలో తరగతుల పెరుగుతున్న విద్యార్థుల దృష్టిలో పెట్టుకొని,255.50 లక్షల రూపాయిలతో అదనపు తరగతి గదుల పనులను ప్రారంభించడం జరిగింది.అనంతరం కళాశాల యాజమాన్యానికి అడిగి విద్యార్థుల కల్పిస్తున్న మౌలిక వసతులనుఅడిగి తెలుసుకోవడం జరిగింది.అనంతరం గుప్పిడి పేట హాస్పిటల్ అవర్ణలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ కేంద్రం ప్రారంభించిఅనంతరం హాస్పటల్ పరిసరాలను పర్యవేక్షణ చెప్పటి పేసెంట్లకుఅందుతున్న సదుపాయాలు అడిగి తెలుసుకొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, మాజీ amc చైర్మన్ బైరి భాస్కర్ రావు, సీనియర్ నాయకులు సూరపు నారాయణ దాస, డోల ప్రసాద్, పప్పల ధర్మరావ్, నందుపల్లి దండసి, జోగారావు, లబ్బా ధనలక్ష్మి, సర్పంచ్ అర్జల విష్ణు మరియు ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### వేణు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన
## యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**పోలాకి, మే 16, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం చెల్లయివలస గ్రామంలో కొన్నేళ్లుగా అనారోగ్యం తో బాధపడుతూ ఇటీవల స్వర్గస్తులైన మండల యూత్ ఉప అధ్యక్షులు బమ్మిడి రాజు కుమారుడు బమ్మిడి వేణు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, మండల యూత్ ఉప అధ్యక్షులు పాసిన రమణ, చింతు రామకృష్ణ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**-సబ్సిడీపై రైతులకు యాంత్రీకరణ పరికరాలు, వాహనాల పంపిణీ**

**-కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**



**ఆమదాలవలస, మే 16, మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కోన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై యాంత్రీకరణ పరికరాలు, వాహనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వ పరిపాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా నాశనం చేశారని విమర్శించారు. రైతులకు సబ్సిడీపై పరికరాలు అందించకపోవడంతో వ్యవసాయరంగం అట్టడుగు స్థాయికి చేరుకుంద న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, రోటోవేటర్, బ్యాటరీ ఆపరేటెడ్ స్పెయర్, పవర్ ఆపరేటెడ్ స్పేయర్, దుక్కు నాగలి సెట్స్ , వరి నూర్పు యంత్రం, కలుపు తీసే యంత్రం(పవర్ వీడర్) వంటి పరికరాలను సబ్సిడీపై అందజేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించి ఎక్కువ దిగుబడు లు సాధించేలా రైతులు సాగు చేయాలన్నారు. రైతులకు ఎటువంటి వ్యవసాయ పరికరాలు అవసరం ఉన్న గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో తమ దరఖాస్తు అందజే యాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని, రైతే రాజుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలియజేశారు. రైతులం దరికీ త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వ్యవసాయానికి పెట్టుబడి నిధులను కేటాయించడం జరుగుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు.రాష్ట్ర కళింగ కార్పో రేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మొదల వలస రమేష్ , టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవింద రావు, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి, ఏ డి ఏ బగ్గు రజిని, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లు, ఉపాధి అవకాశాలు పై అర్జీలు

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, మే 16, మేజర్‌న్యూస్:** ఉపాధి అవకాశాలు కావలసిన వారికి స్థానికంగా కల్పిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడవ శుక్రవారం స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ జరుగుతోందన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ లో లైన్ లలో నిలుచోవడం ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతీ మూడవ శుక్రవారం గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించే స్వాభిమాన్ కు 12 అర్జీలు వచ్చినట్లు వివరించారు. వచ్చిన 12 అర్జీలలో పెన్షన్లు, ఉపాధి అవకాశాలు కల్పించాలని పెట్టుకున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ మెంట్, జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. డెఫ్ అండ్ డం వారికి స్థానికంగా సూపర్ మార్కెట్, షాపింగ్ మాల్స్, తదితర వాటిలో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు. పెన్షన్ అర్జీలు డిఆర్డిఎ పిడి కి పంపించి తగు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వీల్ చైర్ కావాలని ఒక అర్జీ వస్తే తక్షణమే వీల్ అందజేసినట్లు తెలిపారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పౌర విమానయాన శాఖ, తదితర వాటి ద్వారా సియస్ ఆర్ నిదులుతో ఈ నెల లేదా వచ్చే నెలలో ఒక పెద్ద ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీల్ చైర్లు, మొబైల్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, తదితరమైనవి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎడి డిజేబుల్ కు అందజేయాలన్నారు. అర్జీలు స్వీకరణలో జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అనిత, జిల్లా ఎంప్లాయ్ మెంట్ అధికారి సుధా, బిసి కార్పొరేషన్ అధికారి గడ్డెమ్మ, విభిన్న ప్రతిభా వంతులు శాఖ ఎడి కె. కవిత, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి పై గ్రామస్తులు పిర్యాదు

**- కార్యదర్శికి షొకాజ్ నోటీస్ జారీ చేసిన యంపిడిఓ**



**కొత్తూరు, మే 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు పంచాయతీ కార్యదర్శి పి సూరిబాబు పై గ్రామస్తులు స్థానిక యం పి డీ ఓ కు పిర్యాదు చేశారు. గత పదిరోజులు నుండి సచివాలయం లో కార్యదర్శి అందుబాటులో లేరని యం పి డీ ఓ కు చేసిన పిర్యాదు పేర్కొన్నారు. కార్యదర్శి అందుబాటులో లేకపోవడం అందుబాటులో లేకపోవడం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వెల్లడించారు. కార్యదర్శి విధులు నిర్వహించడం లో అలసత్వం అధికారులకు అందుబాటు లో లేకపోవడం వలన కార్యదర్శి సూరిబాబు కి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు కార్యాలయం వర్గాల సమసచారం. కార్యదర్శి అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని పిర్యాదు దారులు యంపిడిఓకు విజ్ఞప్తి చేశారు.

## జోన్-4లో చలివేంద్రాన్ని ప్రారంభించిన మేయర్ పీలా




**విశాఖపట్నం, మే 16, మేజర్ న్యూస్:** విశాఖ నగరంలో మండుటెండలు విపరీతంగా ఉన్నందున వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఉండేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అన్ని జోన్లలో ప్రజల కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ఈ వేసవి తపానికి నగర్ ప్రజల గురికాకుండా జీవీఎంసీ పలు పర్యావరణహిత పరమైన చర్యలను చేపడుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జోన్ -4 లో గల జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమీపంలో పర్యావరణహిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన చలివేంద్రానికి వచ్చిన ప్రజలకు చల్లని తాగునీటిని స్వయంగా మేయర్ అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవిలో మండుటెండలకు భూమి వేడెక్కి నగర ప్రజలను ఒకరివెక్కిరి చేస్తుందన్నారు. ఇప్పటికే జీవీఎంసీ అన్ని జోన్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసిందని ,జీవీఎంసీ తో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని, నగర ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా ఇటువంటి చలివేంద్రాలని మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి ప్రజలకు చల్లని తాగు నీటిని అందించాలని మేయర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నేపథ్యంలో విశాఖ నగరంలో పచ్చదనాన్ని అభివృద్ధి చేసే పథంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను పెంచుతూ, ప్రతి భవనంపై పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఈ నగర చల్లని వాతావరణానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని, తద్వారా వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఆరోగ్యంగా జీవించగలరని విశాఖ నగర మేయర్ గా ఈ నగర అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ఆఫీస్ ఇంచార్జ్ సహాయక ఇంజనీర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను సత్కరించిన జీవీఎంసీ కాంట్రాక్టర్లు



**విశాఖపట్నం, మే 16, మేజర్ న్యూస్:** జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి వి వి నాగరాజు, జనరల్ సెక్రెటరీ ఎం సంజీవరెడ్డి , అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మేయర్ ఛాంబర్ లో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి విశాఖ నగర మేయర్ పదవిని అధిరోహించినందుకు గానూ అభినందనలను తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ సత్కార సభలో మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను దక్కించుకున్న జీవీఎంసీ కాంట్రాక్టర్లు పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఇప్పటికే పనులను పూర్తి చేసి, మిగిలిన పనులను ప్రారంభించేందుకు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కాంట్రాక్టర్లు మేయర్ ని కోరగా, మేయర్ స్పందిస్తూ సంబంధిత కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల విడుదలపై కలెక్టర్ తో చర్చించి బిల్లును అందించే ఏర్పాటు చేస్తానని, పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాల్సిందిగా జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యులకు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధిలో భాగంగా స్టార్ హోటళ్ల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధికి హొటళ్ల నిర్మాణం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భోగాపురం మండలంలోని రెడ్డికంచేరు వద్ద సన్‌రే- అవని గ్రూపు ఆధ్వర్యంలో రూ.100 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బీచ్ రిసార్ట్సను పరిశీలించారు. కవులవాడ వద్ద ఇదే గ్రూపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం పనులను పరిశీలించారు. సుమారు 3 వేల మందికి వసతి కల్పించేలా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని సన్‌రే గ్రూపు ఎం.డి. రాజబాబు యీ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. దీని ద్వారా 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అక్కడ సన్‌రే గ్రూపు ఆధ్వర్యంలో నిర్మించిన బీచ్ రిసార్టులు, గోల్ఫ్ కోర్సును ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన గ్రీన్‌హౌస్‌లను పరిశీలించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఈ సంస్థ సవరవల్లి ప్రాంతంలో సన్‌రే రిసార్టుకు అనుబంధంగా ఏర్పాటు చేయనున్న త్రీ స్టార్ హొటల్ ప్రాజెక్టుకు ఆ ప్రాంతంలో అందుబాటులో వున్న 3.6 ఎకరాల ప్రభుత్వ భూమి అందజేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఇవ్వడంతోపాటు తక్కువ ఖర్చుతో పర్యాటకుల వసతుల కల్పనకు బహుళ విధాలుగా ఉపయోగపడేలా వుండాలని చెప్పారు. జిల్లా సరిహద్దున భీమిలి మండలం అన్నవరం సముద్రతీరంలో ఏర్పాటవుతున్న మే ఫెయిర్



హొటల్ నిర్మాణ స్థలాన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ పరిశీలించారు. రూ.40 కోట్ల వ్యయంతో ఏర్పాటవుతున్న యీ ఫైవ్ స్టార్ హొటల్‌కు భూముల కేటాయింపులపై భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తో మాట్లాడారు. హొటల్‌కు రహదారి నిర్మాణంపై కూడా ఆరా తీశారు. అన్నవరం వద్ద ఓబెరాయ్ గ్రూపు ఆధ్వర్యంలో నిర్మాణంలో వున్న ఫైవ్ స్టార్ హొటల్‌ను పర్యాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై ఆ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా మినహా ఎలాంటి సమస్యలు లేవని నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. రోజుకు 9 గంటలు మాత్రమే త్రీ ఫేజ్ సరఫరా వస్తోందని అందువల్ల సమస్యగా వుందన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు. విజయనగరం పట్టణంలో రోడ్లు భవనాల శాఖ స్థలంలో స్టార్ హొటల్ నిర్మించడం ద్వారా పర్యాటకుల వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ సూచించారు.

ఈ స్థలంలో హొటల్ నిర్మాణం ద్వారా అతిథిగృహం నిర్మాణంతోపాటు హొటల్ కూడా ఏర్పాటు చేయవచ్చని తద్వారా రోడ్లు భవనాల శాఖకు కూడా ఆదాయం సమకూరుతుందన్నారు.జిల్లాలో గృహనిర్మాణ ప్రగతిపై కూడా ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వున్న అజయ్‌జైన్ కలెక్టర్‌తో ఆరా తీశారు. గృహనిర్మాణానికి అదనపు సహాయం ప్రకటించినందున గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణానికి ఇదే సరైన సమయమని చెప్పారు. గృహనిర్మాణ సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ మురళి గృహనిర్మాణ ప్రగతిపై వివరించారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ ప్రాంతీయ డైరక్టర్ జి.వి.బి.జగదీష్, జిల్లా పర్యాటక అధికారి కుమారస్వామి, ఆర్.డి.ఓ. కీర్తి, భీమిలి ఆర్.డి.ఓ. సంగీత్ మాధుర్, తహశీల్దార్ సురేష్, విశాఖ జిల్లా పర్యాటక అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా నియంత్రణకు రైళ్లలో ఆకస్మిక తనిఖీలు: ఎస్పీ జిందల్

**విజయనగరం క్రైమ్, మే 16, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లాలో గంజాయి, మద్యం, ప్రేలుడు సామగ్రి, డ్రగ్స్, గుట్కాల అక్రమ రవాణ నియంత్రణకు మరియు అనుమానస్పద వ్యక్తులను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొనేందుకు ప్రయాణికులతో రద్దీగా వెళ్లే మూడు ట్రైన్స్ ను లక్ష్యంగా చేసుకొని మే 15న ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 16న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జిల్లాలో మద్యం, గంజాయి, మందుగుండు, ప్రేలుడు, డ్రగ్స్, గుట్కాల అక్రమ రవాణ నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొనే లక్ష్యంతో చీపురుపల్లి, బొబ్బిలి, ఎస్.కోట రైల్వే స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో తనిఖీలు చేపట్టామన్నారు. బొబ్బిలి రైల్వే స్టేషనులో కోరావుట్ నుండి విశాఖపట్నం వెళ్ళే డి.ఎం.యు., చీపురుపల్లి రైల్వే స్టేషనులో గుణుపూరు నుండి విశాఖపట్నం వెళ్ళే ట్రైన్, ఎస్.కోట రైల్వే స్టేషనులో కిరండల్ నుండి విశాఖపట్నం వెళ్ళే ట్రైన్లను లక్ష్యంగా చేసుకొని పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారన్నారు. తనిఖీల్లో ట్రైన్స్ లో ప్రయాణించే పాసింజర్స్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి, ఒక్కొక్క



కంపార్టుమెంటును ఇద్దరు ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, డాగ్, బాంబ్ స్క్వాడ్స్ తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో ట్రైన్లను ఆయా పోలీసు స్టేషనులో నిలిపి వేయకుండా, ఆయా ట్రైన్స్ ను పోలీసు అధికారులు, సిబ్బంది కొత్తవలస వెళ్ళేంత వరకు ప్రయాణించి, ప్రయాణికుల బ్యాగులు, లగేజ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసారన్నారు. ఈ తనిఖీల్లో ఎస్టీఎఫ్, బాంబ్ డిస్పోజల్ టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ కూడా పాల్గొన్నాయి. ఈ తనిఖీలు చేపట్టేముందు ట్రైన్స్ లో చేపట్టాల్సిన విధుల గురించి విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఎస్.కోట రైల్వే స్టేషను వద్ద, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి బొబ్బిలి రైల్వే స్టేషను వద్ద, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు చీపురుపల్లి రైల్వే స్టేషను వద్ద రైడ్స్ లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది, ఎస్టీఎఫ్, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలకు దిశా నిర్దేశం చేసారు. ఈ అకస్మిక తనిఖీల్లో 20.5 కిలోల గంజాయి, నలుగురు నిందితులు పట్టుబడగా, తదుపరి చర్యల నిమిత్తం జి.అర్.పి.పోలీసులకు అప్పగించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ తరహా తనిఖీలను భవిష్యత్తులో కూడా కొనసాగించి, నేర నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు చేపడతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ తనిఖీలను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురువల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించగా, తనిఖీల్లో బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్, చీపురుపల్లి సిఐ శంకర్రావు, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్.కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్. కోట రూరల్ సిఐ ఎల్. అప్పలనాయుడు, కొత్తవలస సిఐ సిహెచ్.షణ్ముఖరావు, ఎల్.భాస్కరరావు, శోభన్ బాబు, మూడు సబ్ డివిజన్లకు చెందిన 30మంది ఎస్ఐలు, 150మంది పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీమ్స్ పాల్గొన్నాయి.

# భారత సైనికుల సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే బోనెల






**పార్వతీపురం, మే 16, సూర్య మేజర్ న్యూస్ :** మన భారతదేశం కోసం అనునిత్యం శ్రమిస్తూ ప్రత్యర్థులను మట్టి కరిపిస్తూ తమ ప్రాణాలను సైతం అర్పిస్తున్న భారత సైనికుల సేవలు అభినందనీయమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. భారత్ పై దాడి చేసిన పాకిస్తాన్ ను ఆపరేషన్ సింధూర్ ద్వారా ఎదురుదాడి చేసి విజయవంతం అయిన సందర్భంగా భారత సైనికులకు మద్దతుగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాలు పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పార్వతిపురం పాత బస్టాండ్ లో ప్రారంభించి అక్కడి నుంచి నాలుగు రోడ్ల జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకైతే జాతీయగీతం విన్నా, జాతీయ పథకం చూసినా నాలో తెలియని ఉత్తేజం వస్తుందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన భారతీయ సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందని, ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. మన భారత ప్రభుత్వం మన జవాన్లకు అత్యాధునికరణ మిస్సయిల్స్ ను అందించడం ఆనందంగా ఉందని, ఈ కారణం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం జరిగిందని, ఇది చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. ఇండియాతో పెట్టుకుంటే నామరూపాలు లేకుండా చేస్తామని మన సైనికులు పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా రుజువు చేశారన్నారు. మనం తలచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ మ్యాప్ ను తొలగించే శక్తి ఉందన్నారు. అలాగే ఈ సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, ఇదే స్ఫూర్తితో మన భారతదేశాన్ని అందరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తృతీయ కౌన్సిల్ సభలను జయప్రదం చేయాలి



**పాలకొండ, మే 16,మేజర్ న్యూస్:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వారి ఆధ్వర్యంలో జూన్ 5న విజయవాడ లో జరగబోయే తృతీయ కౌన్సిల్ సభలను జయప్రదం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు గారూ ప్రెస్ మీట్ లో పాలకొండ లో తెలిపారు, ఈ కార్యక్రమం నికి ముఖ్యమంత్రి యన్.చంద్రబాబు నాయుడు హాజారు కానున్నారు, ఉద్యోగుల ప్రధాన డిమాండ్స్ పై విధాన ప్రకటనలు వెలుబడే అవకాశం ఉందని తెలిపారు, పి ఆర్ సి, పెండింగ్ డి ఎ లు, ఐఆర్‌పై ఉద్యోగులు ఆశతో వున్నారని తెలిపారు, ఈ కార్యక్రమం లో ఎన్. భరత్ భూషణ్ రాజ్, శంకర రావు జిల్లా అధ్యక్షులు, జిల్లాకార్యదర్శి సింహాచలం, తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులు బబ్బురి గణేష్ బాబు లు పాల్గొన్నారు

## ఏకలవ్య పాఠశాలలో 11వ తరగతిలో ప్రవేశ ప్రకటన

**గుమ్మలక్ష్మీపురం, మే 16, మేజర్ న్యూస్:** స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, గుమ్మలక్ష్మీపురంలో 2025-26 విద్యా సంవత్సరానికి 11 వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరబడుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు.తాత్కాలిక ఖాళీలు క్రింద పేర్కొన్న గుంపుల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంపీసీ గ్రూపులో అబ్బాయిలకు 11 సీట్లు, అమ్మాయిలకు 4 సీట్లు కలవని అన్నారు. బైపీసీలో అబ్బాయిలకు 10 సీట్లు, అమ్మాయిలకు 2 సీట్లు, హెచ్ ఈ పి లో అబ్బాయిలకు మరియు అమ్మాయిలకు 12 సీట్లు కలవని అన్నారు. గమనిక: పై సీట్ల ఖాళీలు తాత్కాలికమైనవే, అవసరాన్ని బట్టి మారవచ్చున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులు సమర్పించే చివరి తేది ఈనెల 31 అని అన్నారు. అలాగే దరఖాస్తుతో పాటు క్రింది పత్రాలు జతపరచాలన్నారు. పదవ తరగతి మార్కుల మెమో ప్రతికి,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం (సాలరీ ఆదాయం రూ.1,00,000 లోపు ఉండాలి),ఆధార్ కార్డ్ (విద్యార్థి) స్టడీ మరియు కన్డక్ట్ సర్టిఫికేట్,తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు - 2,అవసరమైన పత్రాలతో కూడిన దరఖాస్తులను పాఠశాల కార్యాలయంలో పని వేళలలో సమర్పించాలనీ,మరిన్ని వివరాలకు స్కూల్ అడ్మినిస్ట్రేషన్‌ను సంప్రదించగలరని ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు.

## దివ్యాంగుల పిల్లలను గుర్తించేందుకు సర్వే



**గరుగుబిల్లి, మే 16,మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు వచ్చే నెల 9వ తేదీ వరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో దివ్యాంగుల పిల్లలను గుర్తించేందుకు సర్వే చేపడుతున్నా రు.ఈమేరకు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐ సి ఆర్ టి యర్రా వీర్రాజు ఆధ్వర్యం లో దివ్యాంగులు పిల్లలను గుర్తిం చేందుకు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ సి ఆర్ టి వీర్రాజు మాట్లాడుతూ జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఆదేశాల మేరకు గ్రామాల్లో దివ్యాంగుల పిల్లలను గుర్తించడం జరుగుతోందని పేర్కొ న్నారు. సర్వేలో భాగంగా ఇంత వరకు ఇద్దరు దివ్యాంగుల పిల్లలను గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ పల్ల కృష్ణవేణి,అంగన్వాడి హెల్పర్ సీమల గౌరీశ్వరిలు వున్నారు.

## పాలకొండ తాలూకా యూనిట్ అధ్యక్షులుగా గణేష్‌బాబు



**పాలకొండ, మే 16,మేజర్ న్యూస్:** పాలకొండ ఏ పీ జీ ఇ ఎ తాలూకా యూనిట్ నూతన కార్య వర్గం ఎన్నిక. స్థానిక సీతం పేట సమావేశ మం దిరం లో కొత్త కార్య వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు గా బబ్బురు గణేష్ బాబు, కార్యదర్శిగా రాంజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా జిల్లా నాయకులు నూతలపాటి భరత్ భూషణ్ వ్యవహరించారు. రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు శ్రీ రామ చంద్రరావు,ఏపీజీఇఎ జిల్లా అధ్యక్షులు కె. శంకర్ రావు, జిల్లా కార్యదర్శి సింహాచలం,ఐటిడిఎ టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు వై. సతీష్ కుమార్ మరియు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై అభినందనలు తెలిపారు.

## వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్ పీలా శంఖుస్థాపన



**విశాఖపట్నం, మే 16, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల 53, 54 వార్డులలో నేషనల్ హైవే కు ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్ట్ లలో ప్రజల ఆరోగ్యం, శరీర సౌష్ఠవం,ఆహ్లాదం కొరకు పార్కుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ లు, జిమ్ ఎక్విప్మెంట్లు, పిల్లల ఆటల కొరకు చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ ల నిర్మాణాల కొరకు జీవీఎంసీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 70 లక్షల రూపాయలు మంజూరు చేసిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి, విష్ణుకుమార్ రాజు, 53 వ వార్డు కార్పొరేటర్ బర?త్ ఆలీ, 54 వ వార్డు ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గ్రీన్ బెల్ట్ లను ఆక్రమణకు గురికాకుండా వాటిని సద్వినియోగం పరుచుకునే క్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం,ఆహ్లాదం కొరకు, పిల్లల ఆటల కొరకు నేషనల్ హైవే లో పార్వతి నగర్ గ్రీన్ బెల్ట్ నందు 20 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ ,జిమ్ ఎక్విప్మెంట్ నిర్మాణం, 19 లక్షల 10 వేల తో జ్యోతి నగర్ గ్రీన్ బెల్ట్ పార్కు అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ నిర్మాణం, 10 లక్షల 60 వేల రూపాయలతో లక్ష్మీ నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ప్లేగ్రౌండ్ ఏర్పాటు నిర్మాణం, అలాగే 20 లక్షల రూపాయలతో వివేకానంద నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ఏర్పాట్లకు నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఈ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా జీవీఎంసీ అధికారులకు ఆదేశించడమైనదని, ఈ అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు పూర్తయిన అనంతరం ప్రజలు ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని మేయర్ తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉత్తరం నియోజకవర్గంలో విశాఖ నగర మేయరు గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినందుకుగాను మేయర్ కు అభినందనలు తెలిపారు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఉత్తరం నియోజకవర్గంలో జీవీఎంసీ మంజూరు చేసేందుకు సహకరించాలని మేయర్ ను కోరారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో జీవీఎంసీ అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు నజీర్, ఉషా కిరణ్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ నిర్మూలించే దిశగా పయనిద్దాం




**విశాఖపట్నం, మే 16, మేజర్ న్యూస్:** ప్రజల భాగస్వాగతంతో డెంగ్యూను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మలేరియా కె వి ఎస్ ప్రసాదరావు అన్నారు. నేషనల్ డెంగు డే సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అవగాహన ప్రదర్శన, అనంతరం ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడిస్ దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ జ్వరాలు వ్యాపిస్తాయని , రానున్న వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. దోమలు పెరిగే ప్రదేశాలు , వాటి నియంత్రణ చర్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం ద్వారా డెంగీ జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు అని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి ఎం. తులసి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఫ్రైడే డ్రైడే పటిష్టంగా అమలు చేయడం, దోమలు పెరగకుండా ఎటువంటి చర్యలు చేపట్టాలి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని కూడా భాగస్వామ్యం చేయడం ద్వారా దోమల అభివృద్ధిని అరికట్టి జ్వరాల సంఖ్యను బాగా అదుపు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎంపీహెచ్ఈఓ తిరుపతిరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, జీవీఎంసీ యాంటీ లార్వా ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీతో సాగునీటి పనులకు ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**గరుగుబిల్లి,మే 16,మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు బహుళ ప్రయోజ నాలైన పనులకు ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొంకిడివరంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు ఫీడర్ నిర్మాణ పనులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు.ఉపాధి హామీ పథకం వేతనదారులతో ముఖా ముఖి ముచ్చటించారు.గత నెల వరకు ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు సంబంధించిన వేతనాలను మంజూరు చేసినందున వేతన దారులకు అందినది లేనిది ఆరా తీశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం పూట త్వరగా పనులు మొదలు కావాలని సూచిం చారు.ఉపాధి హామీ పథకం వేతనం తో జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చెరువు నుంచి చెరువుకి కలుపుతూ చేపట్టే పనులు 120 మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో 11 పనులు మంజూరైనట్లు వివరిం చారు.గ్రామంలో గల బోనివాని చెరువులోకి వచ్చే ఫీడర్ ఛానల్ గండి కొట్టిన చోట జాతీయ ఉపాధి పనుల కింద రూ.8 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు బహుళ ప్రయోజనం చేకూ ర్చే ఫారం పాండ్స్ (నీటి కుంటలు), సాగునీటి కాలువలు, చెరువులను కలిపే కాలువ పనుల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, డుమా పి డి కె.రామచంద్రరావు,జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు రావాడ అప్పలనాయుడు, ఉదయభాస్కర్, ఎంపీడీఓ జి.పైడితల్లి, మండల ఇరిగేషన్ శాఖ ఏ ఈ అంబటి ప్రవీణ్ సాగర్, మండల ఇంచార్జ్ ఈఓపి ఆర్డి చింతల వెంకటకురిమి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 16 మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్క రించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీ శ్వరి అన్నారు.శుక్రవారం తన క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీ పురంలో ప్రజా దర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను సమర్పించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జగదీ శ్వరి సమస్యల గురించి సంబం ధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధి కారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, నాయకులు దత్తి లక్ష్మణరావు, నంగిరెడ్డి మధుసూదన్ రావు, గుల్లిపల్లి సుదర్శన్ రావు, రామారావు, కడాయి తదితరులు ఉన్నారు.




## కూటమి ప్రభుత్వంతోనే గిరిజన అభివృద్ధి సాధ్యం: మంత్రి సంధ్యారాణి





**మక్కువ , మే 16, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే గిరిజన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం నాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడుతో కలిసి మండలంలో పనసభద్ర గ్రామపంచాయతీ పరిధిలో గల మూలవలస గిరిజన గ్రామంలో జరుగుతున్న శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఆమె గ్రామానికి ఇచ్చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గిరిజన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని నిర్వీర్యం చేసిందని ఆమె విమర్శించారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలతో పాటు తాగునీటి , సాగు నీటి సౌకర్య కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఇందులో భాగంగానే గిరి శిఖర గ్రామాలకు సైతం రోడ్డు సౌకర్యాలు కల్పిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్దికాలంలోనే గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించిందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఇందులో భాగంగా గుంటభద్ర గిరిజన గ్రామానికి రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతంగా ఉండేందుకు గుంట భద్రత ఆడారు గడ్డపై మూడు కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే నిధులు మంజూరు కావడంతో త్వరలో పనులు చేపట్టిన ఉన్నామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో గ్రామాలకు అతి చెరువలో ఉన్న దుగ్గేరు గిరిజన గ్రామంలో పీహెచ్సీ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. సాలూరు , మక్కువ మండలాల చెందిన గిరిజన గ్రామాలతో పాటు సరిహద్దులో ఉన్న ఒరిస్సా గిరిజన గ్రామాలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా దుగ్గేరు గిరిజన గ్రామంలో పీహెచ్సీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం నాడు పనసభద్ర పంచాయతీ పరిధిలో గల మూల వలస గిరిజన గ్రామంలో జరిగిన మంత్రి గుమ్మడి సంచారాణి పర్యటన సందర్భంగా పంచాయతీ పరిధిలో గల 14 గిరిజన గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరినట్టు మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ప్రకటించారు. టిడిపిలో చేరిన గిరిజనులకు స్వయంగా మంత్రి సంధ్యారాణి పచ్చ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు హాజరయ్యారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ జగన్మోహన్




**పార్వతీపురం,మే16, సూర్య మేజర్ న్యూస్ :** డెంగ్యూ నివారణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు తో కలిసి మలేరియా శాఖ అధికారులు,సిబ్బంది,వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది ర్యాలీలో పాల్గొని మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభించి ప్రధాన రహదారి కూడలి వరకు డెంగ్యూ నివారణ నినాదాలు చేస్తూ కొనసాగించారు.అక్కడ మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ కాటు వల్ల వ్యాపిస్తుందని,ఇవి ముఖ్యంగా పగటి పూట కుట్టే దోమలు దోమలు అని తెలిపారు.ఒక్కసారిగా వచ్చే అధిక జ్వరం,తలనొప్పి,,కంటి వెనుక భాగంలో నొప్పి,కండరాల నొప్పులు,చర్మంపై గుండ్రటి ఎర్ర మచ్చలు డెంగ్యూ లక్షణాల్లో ముఖ్యంగా ఉంటా యన్నారు.డెంగ్యూ నిర్ధారణకు ఎన్ఎస్1 కిట్లు ఆరోగ్య కేంద్రాల్లో,క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్నాయ న్నారు. డెంగ్యూ నియంత్రణకు ఆరోగ్య,మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు సయుక్తంగా పలు చర్యలు తీసుకోవడం జరుగుచున్నది.దోమల నివారణ చర్యల్లో భాగంగా ప్రస్తుతం స్ప్రేయింగ్ కార్యక్రమం కొనసాగుతుం దన్నారు.అలాగే ఫ్రైడే డ్రైడే,ఏఎల్ఓ,ఐఎస్ఎస్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదనీ తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని,నీరు నిల్వ లేకుండా చూసుకొని, ఉపయోగించే నీటి తొట్టెలపై మూతలు ఉంచడం వంటి జాగ్రత్తలు పాటిస్తూ, డెంగ్యూ దోమ ఉత్పత్తిని అరికట్టడంలో భాగస్వాములు కావాలని కోరారు. చిన్న, చిన్న చర్యలు పెద్ద వ్యాధులు నిరోధానికి దోహదపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు,ఏఎంఓ సూర్యనారాయణ,జిల్లా కన్సల్టెంట్ రామచంద్ర,శానిటరీ ఇన్స్పెక్టర్ కెవి.పకీర్ రాజు,ఏఎస్ఓ వీరినాయుడు ,హెల్త్ సూపర్వైజర్ పుష్ప,వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి సంధ్యారాణి



**మక్కువ, మే 16, (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజక వర్గంలో గల మక్కువ మండలం పనసభద్ర గిరిజన గ్రామపంచా యతీ పరిధిలోగల మూలవలస గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జా తరను పురస్కరించుకొని మంత్రి గుమ్మడి సంధ్యారాణి దర్శించుకు న్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఉదయం ఆమె మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల నాయుడు లతో సహా పార్టీ వర్గీయలతో కలిసి మూలవలస గిరిజన గ్రామానికి చేరుకొని అక్కడ శ్రీ గంగమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## నిరుత్సాహ పడొద్దు : ఐటీడీఏ పీవో



**సీతంపేట, మే 16, మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహపడవలసిన అవసరం లేదని మరలా పరీక్ష రాసి పాస్ అవ్వాలని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు సీతంపేట బాలుర, బాలికల పాఠశాలలో ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలను బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని అన్నారు. విద్యార్థులకు సందేహాలు ఉన్న పాఠ్యాంశాలను మరలా వారికి అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి ఆవరణలో ప్రత్యేక విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**గరుగుబిల్లి, మే16, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంకు 24 గంటలు విద్యుత్తు సరఫరాకు ఆటంకం లేకుండా ఉండేలా ప్రత్యేక విద్యుత్తు లైన్ ను ఏర్పాటు చేయడం జరుగు తుందని మండల విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు.ప్రస్తుతం ప్రధాన విద్యుత్తు లైన్ తోపాటు ఆయా గ్రామాలకు వెళ్లే విద్యుత్తు లైన్ లను పూర్తిస్థాయిలో మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొ న్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రత్యేకంగా విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.శివ్వాం విద్యుత్ శాఖ ఎనర్జీ అసిస్టెంట్ డొంకాడ రాజు ఉన్నారు

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి: ఐటిడిఏ పీవో



**సీతంపేట, మే 16, మేజర్ న్యూస్:** పీఎం జన్ మాన్ ద్వారా మంజూరైన గృహాలను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సీతంపేట మండలంలోని పెద్దగూడ గ్రామం, మండ దీసరిగూడ గ్రామాలను పరిశీలించి గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణాలు చేపడుతున్న గృహాలకు బిల్లులు చెల్లిస్తామని, ఇప్పటివరకు పెట్టిన బిల్లులకు ఈ నెలాఖరులోగా చెల్లిస్తామని అన్నారు. మంజూరైన గృహాలను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో సీతంపేట ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ వెంకటేష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మూడు పెంకిటిల్లు దగ్ధం



**గరుగుబిల్లి ,మే 16,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చినగుడబ గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు పెంకుటిల్లు అగ్నికి ఆహుత య్యాయి.ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన ముడిల కళావతి, ముడిల మోహనరావు, ముడిల భాస్కరరావులకు చెందిన పెంకిటిల్లు దగ్ధమయ్యాయి.అగ్ని ప్రమాద ఘటనలో ఇంటిలో ఉన్న బంగా రము, డబ్బు ,ఇత్తడి సామాన్లు, తదితర సామాగ్రిని తీయ లేక పోయామని ముడిల కళావతి తెలిపారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఇంటిలో ఉన్న సామాగ్రిని ఏమి తీయలేక పోయా మని అగ్ని ప్రమాద బాధితులు ముడిల మోహనరావు,ముడిల భాస్కరరావులు తెలిపారు.పార్వతీ పురం అగ్ని మాపక శాఖ అధికారు లకు అగ్ని ప్రమాద వార్త తెలియ జేసిన వెంటనే హుటా హుటిన వచ్చి మంటలను అదుపు చేశారు.అదే విధంగా చినగుడబ గ్రామంలో సంభ వించిన అగ్ని ప్రమాద వివరాలను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీను వాసరావు, వి ఆర్ ఓ బుచ్చిబాబు, తెలుసు కోవడంతో పాటు ఆస్తి నష్టం వివరాలను అంచనా వేశారు.

## బాబోయ్ కరెంటు.. రోజులో కనీసం 15 గంటలు కూడా ఉండని వైనం

**గుమ్మలక్ష్మీపురం, 16, మేజర్ న్యూస్:** బాబోయ్ ఏమీ ఈ కరెంటు పరిస్థితి. రోజులో కనీసం 15 గంటలు కూడా ఉండని పరిస్థితి. అది కూడా కేవలం అరగంట ఉండి మరలా గంట తర్వాత వస్తున్న వైనం. నీటి మోటార్లు వేసుకుందామన్న, గ్రైండర్లు, మిక్సీలు వేసుకుందామన్న, విద్యుత్ కోసం ఎదురుచూసే పరిస్థితి గుమ్మలక్ష్మీపురం మన్యంలో దాపరించింది. ఎప్పుడు చూసినా విద్యుత్ సప్లై లేని పరిస్థితి కనబడుతుంది. అందరిలాగే మేము కూడా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నాం కదా! అయితే మాకెందుకు ఈ పరిస్థితి దాపరస్తుంది అని గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే గిరిజన ప్రాంతాల్లో దాదాపు అన్ని గ్రామాల్లో గ్రామ దేవతల పండగల సంబరాలు, పెళ్లిళ్లు తదితర కార్యక్రమాలు చేసుకుంటుంటే కరెంటు మాత్రం లేకపోవడంతో ఆనందానికి అడ్డుగా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన్యంలో ఎప్పుడు చూసినా ఏ సమయంలో చూసినా విద్యుత్ సప్లై లేకపోవడంతో గ్రామాలకు వచ్చే బంధువులు, చుట్టాలు, గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుమ్మలక్ష్మీపురం విద్యుత్ సబ్స్టేషన్కు పార్వతీపురం నుంచి ఒక లైను, సీతంపేట నుంచి మరో లైను ద్వారా విద్యుత్ సరఫరాను అందించేవారు. కానీ ప్రస్తుతం ఒక్క పార్వతీపురం 33 కెవి లైన్ ద్వారానే మాత్రమే విద్యుత్ సరఫరాను అందిస్తున్నారు. సీతంపేట నుంచి 33 కెవి విద్యుత్ సరఫరాను గత ఐదేళ్ల నుండే ఏజెన్సీ ప్రాంతానికి విద్యుత్ సరఫరాను అందడం లేదు. ఏమని అడిగితే సీతంపేట నుండి విద్యుత్ సరఫరా సంబంధిత అధికారులు అందివ్వడం లేదని అంటున్నారు. ఉన్న ఒకే ఒక్క పార్వతీపురం సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాను వస్తుందంటే అది కూడా కేవలం రోజులో 15 గంటలకు కూడా సప్లై లేని పరిస్థితి దాపురుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతానికి రోజుకు కనీసం 20 గంటలు అయినా విద్యుత్ సరఫరాను అందిస్తారని ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఆశాభావం ప్రయత్నం చేస్తున్నారు.

## పిడుగు పడి గిరిజన యువకుడు మృతి



**సీతంపేట, మే 16, మేజర్ న్యూస్:** సీతంపేట మండలం దేవనాపురం పంచాయతీ జగత్ పల్లి బూర్జ గూడ గ్రామానికి చెందిన సవర చెంద్రరావు (28) శుక్రవారం సాయం కాలం దేవనాపురం పొలాల్లో పడిన పిడుగు పాటుకు గురై మృతి చెందినట్లు సీతంపేట ఎస్ అమ్మన్న రావు తెలిపారు. సంఘ టన జరిగిన వెంటనే తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఏరియా ఆసుపత్రి సీతంపేట కు తరలించి లోగా అప్పటి కే చెంద్రరావు మృతి చెందాడు. చెంద్రరావు కు ఇంకా వివాహం కాలేదు. స్వగ్రామం బూర్జ గూడలో విశాదచాయులు అలుము కున్నాయి.

## నవధాన్యాలు సాగు అవశ్యకతపై ఇంటింటి ప్రచారం



**పాచిపెంట, మే 16, మేజర్ న్యూస్:** మండలంలో నవధాన్యాలు సాగు ఆవిష్కతులపై మండల వ్యవసాయ శాఖ అధికారులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పి కొనవలస, పెద్ద చీపురు వలస, శ్యామల గౌరీపురం, చెరుకుపల్లి పలు గ్రామాలలో భూసారం పెంపులో భాగంగా నవధాన్యాల సాగుపై వాటి యొక్క ఆవశ్యకతలపై రైతులకు శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ రైతులు సాధ్యమైనంత వరకు కలుపు మందులకు దూరంగా ఉండాలని ముఖ్యంగా గ్లైఫోసిట్ అనే కలుపు మందు మన రాష్ట్రంలో సాధారణ వినియోగం మరియు విక్రయాలు నిషేధించబడ్డాయని, దయచేసి ఎవరు కొనవద్దని అమ్మ వద్దని వినియోగించవద్దని దీనివలన అనేక అనర్థాలు ఉన్నాయని జీవ వైవిధ్యం పూర్తిగా నశించిపోతుందని తెలిపారు. అంతేకాకుండా హెచ్ టి కాటన్ గా పిలవబడే గడ్డిపికల పత్తి లేదా గ్లైసిల్ పత్తి పూర్తిగా నిషేదించబడిందని కాబట్టి రైతులు దీనిని వినియోగించరాదని తెలిపారు. ఇది పర్యావరణానికి ఎంతో ప్రమాదకరమని తెలిపారు. అనంతరం నవధాన్యాలు వేద్దాం భూసారం పెంచుదాం అనే నినాదంతో భూసారం పెంపుదలలో నవధాన్యాల పాత్రను తెలుపుతూ ఇంటింటి ప్రచారం మరియు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ మరియు నాగమణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విజయ్ మరియు కుమార్ పాల్గొన్నారు.

## నవధాన్యాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి: మే 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి మార్కెట్ యార్డ్ లో రైతులకు నవ ధాన్యాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) శుక్రవారం పాల్గొన్నారు.ఈ మేరకు అక్కడకు వచ్చిన బొబ్బిలి శాసన సభ్యులు శ్రీ బేబీ నాయన కి యౌగిక వ్యవసాయం గురించి బ్రహ్మ కుమారీ రాజేశ్వరి, ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారు పరమాత్మ తండ్రి తో యోగం జోడించడం ద్వారా సకారాత్మక ఆలోచనల చేస్తూ సేంద్రీయ వ్యవసాయం చేయడాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. దీని ద్వారా పంట పొలాలకు కృత్రిమ ఎరువులు వేయకుండా జీవామృతం ద్వారా క్రిమి కీటకాలు రాకుండా మంచి నాణ్యవంతమైన పంటను పొందవచ్చునని రాజేశ్వరి గారు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ రావు, టిడిపి నాయకులు రౌతు రామమూర్తి నాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల శాల దగ్ధం



**బాడంగి, మే 16, మేజర్ న్యూస్:** మండలంలోని పినపెంకి గ్రామానికి చెందిన ఈది బిల్లి సత్యం యొక్క పశువుల శాల శుక్రవారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతి అయ్యింది సుమారుగా 40 వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాడంగి ఫైర్ స్టేషన్ అధికారి రామ సూర్యారావు తెలిపారు సకాలంలో సంఘటనా స్థలానికి అగ్నిమాపక సకటంతో తనతో పాటు అగ్నిమాపక సిబ్బంది అధికారులు వెళ్లి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పిందని ఆయన తెలిపారు కేర్ లెస్ స్మోకింగ్ అగ్ని ప్రమాదానికి కారణమై ఉండవచ్చునని అనుమాన స్పందన గా ఉందని ఆయన తెలిపారు,

## చెరువుల అభివృద్ధికి ఉపాధి నిధులు మంజూరు



**గరుగుబిల్లి, మే 16,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని సాగునీటి చెరువుల అభివృద్ధి నిమిత్తం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు అయ్యాయని మండల ఇరిగేషన్ శాఖ ఏఈ అంబటి ప్రవీణ్ సాగర్ వెల్లడించారు.ఈ మేరకు ప్రస్తుతం మంజూరు అయిన సాగునీటి చెరువుల వివరాలను శుక్రవారం విలేకరులకు తెలియజేశారు.ఉద్ద వోలు గ్రామంలోని మల్లినాయుడు చెరువు అభివృద్ధి నిమిత్తం ఐదు లక్షల రూపాయలు,తామర చెరువు అభివృద్ధి నిమిత్తం ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు.అదేవిధంగా గరుగుబిల్లి గ్రామంలోని గుర్రన్న చెరువు అభివృద్ధి నిమిత్తం 5 లక్షల రూపాయలు ,పెద్దూరు గ్రామంలోని దక్షిణాయుని చెరువు అభివృద్ధి నిమిత్తం 10 లక్షల రూపాయలు, బురదవెంకటాపురం గ్రామంలోని దొరచెరువుకు 10 లక్షలు ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు అయ్యాయన్నారు.చినగుడబ గ్రామంలోని కోణం చెరువు అభివృద్ధి నిమిత్తం ఐదు లక్షలు,బురదవెంకటాపురం గ్రామంలోని మండల వాని చెరువు అభివృద్ధికి అయిదు లక్షలు, సన్యాసిరాజుపేట గ్రామంలోని గంగ సాగరం చెరువు అభివృద్ధి నిమిత్తం ఎనిమిది లక్షలు, వల్లరిగుడబ గ్రామంలోని కృష్ణసాగరం చెరువు అభివృద్ధి నిమిత్తం 10 లక్షల రూపా యలు, కొంకడివరం గ్రామంలోని బోడివాని చెరువు ఫీడర్ ఛానల్ అభివృద్ధికి 8 లక్షల రూపాయలు, ఇదే గ్రామంలోని గదబ కోనేరు అభివృద్ధి నిమిత్తం అయిదు లక్షల రూపాయలు నిధులు మంజూర య్యాయని ఏఈ ప్రవీణ్ సాగర్ తెలిపారు.ఈమేరకు సాగునీటి చెరు వుల అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలని సంబంధిత సాగు నీటి సంఘాలకు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ఎంఈఓ1 లకు బదిలీలు చేపట్టాలి: సింహాచలం



**గుమ్మలక్ష్మీపురం మే 16, (మేజర్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎంఈఓ 1 లకు బదిలీలు చేపట్టాలని ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు శుక్రవారం లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఆయన తెలిపారు. ఎంఈఓ 1 లుగా పనిచేస్తున్న వారిలో చాలామంది 2017 నుండి ఒకే ప్రదేశంలో 8 సంవత్సరాలు పైబడి పనిచేస్తున్నప్పటికీ ఇంతవరకు బదిలీలు నిర్వహించక పోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా రెండు విద్యా సంవత్సరాలు పూర్తి అయిన వారికి కూడా బదిలీ అవకాశం కల్పించాలన్నారు. ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చినందున ఇదే సమయంలో ఎంఈఓ 1 లకు బదిలీలు నిర్వహించడం సరైనదని అన్నారు. ఒకవేళ ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా ఇబ్బంది అవుతుందని భావిస్తే, ఎంఈఓల బదిలీలు నిర్వహించి టీచర్ల బదిలీలు పూర్తయిన తర్వాత ఎంఈవో లు నూతన ప్రదేశాల్లో చేరే విధంగా ఉత్తర్వులు ఇచ్చినట్లయితే ఇబ్బంది ఉండదని తమ లేఖలో విద్యాశాఖా మంత్రికి ప్రాతినిధ్యం చేసామన్నారు.తమ అసోసియేషన్ విజ్ఞప్తి పై విద్యా శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి బదిలీలకు చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం, ప్రధాన కార్యదర్శి రవి నాయక్ బుక్కా లు తెలిపారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిడిఏ టెండర్లకు అవకాశం ఇవ్వండి

**గుమ్మలక్ష్మీపురం, మే 16 మేజర్ న్యూస్:** పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో విజయనగరం ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆశ్రమ పాఠశాలకు, వసతి గృహాలకు, గురుకుల మరియు ఏకలవ్య పాఠశాలలకు మరియు కళాశాలలకు టెండర్లు కూరగాయలు, పండ్లు, చికెన్, కోడిగుడ్లు మరియు పాలు మొదలైన సరుకులు సరఫరా చేయుటకు టెండర్లు గిరిజన నిరుద్యోగ యువతకు మాత్రమే పూర్తి స్థాయిలో అవకాశాలు ఇవ్వాలని ఏపీ ఆదివాసి విగ్రహ సంఘం నాయకులు కోరారు. ఐటిడిఏ టెండర్లు ఎప్పుడూ నాన్ ట్రైబల్ నాన్ లోకల్ కు వారు టెండర్లు ప్రక్రియ జరుగుతుందని ఇప్పటికే గిరిజన నిరుద్యోగులు ఉద్యోగాల అవకాశాలు కోల్పోయిన పరిస్థితి ఉంటుందని కనుక ఐటిడిఏ అధికారులు స్పందించి ఈ విద్యాసంవత్సరం నుండి టెండర్లను అవకాశాలు గిరిజన నిరుద్యోగ యువతకు ఇవ్వాలని ఉపాధి కల్పించాలని కోరారు.

# రైతుల ఆదాయాభివృద్ధి పెంచేందుకు కృషి చేయాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**గరుగుబిల్లి,మే16, మేజర్ న్యూస్:** ప్రణాళికా బద్ధంగా పనిచేసి పాడి రైతుల ఆదాయ వృద్ధి రేటు పెంచాలన్న లక్ష్యం తో కృషి చేయాలని జిల్లా కలక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఉద్యాన వన కళాశాలలో వ్యవసాయ అనుబంధ రంగాల కన్వర్జెన్స్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగ రైతుల ఆదాయం రెట్టింపు చేసి జీవన ప్రమాణాలను వృద్ధి చేసి తద్వారా రాష్ట్ర జి డి పీ, జి ఎస్ డిటి స్థాయి 15 నుంచి 20 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో పనిచేయాలని అన్నారు. అందుకు ప్రణాళికా బద్ధంగా పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తులు పెంచడం, కోళ్లు, ఆవులు, జీవాల పెంపకం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. పాల ఉత్పత్తి పెరగడానికి ట్రిపుల్ ఎస్ ( లింగ నిర్ధారణ సెమెన్) సరఫరా చేసి ఆడ జాతి దూడలు వృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. పాడి రైతులకు పశువుల పెంపకం నిర్వహణ ఖర్చులు భారమైనందున జాతీయ ఉపాధి హామీ పథకం కింద బహువార్షిక పశు గ్రాసాలను సాగు చేయడం, 50 శాతం రాయితీపై సమీకృత దాణా , టీ ఎం ఆర్, చాప్ కట్టర్లు, పాలు పిండే యంత్రాలు అందజేయడం వంటి అవకాశాలను పాడి రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పాడి పశువులు మహిళా సంఘాల ద్వారా పంపిణీకి ఆసక్తి ఉన్న లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని వెటనరీ అసిస్టెంట్లను ఆదేశించారు. మహిళా పాల సొసైటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మాంసం అభివృద్ధికి స్త్రీ నిధి నుంచి గొర్రెలు, మేకలు పెంపకం, నట్టల నివారణ( డీ వార్మింగ్) మందులు వేయడం, మాచెర్ల, నెల్లూరు విత్తన పొట్టేళ్లు సరఫరా పై దృష్టి పెట్టాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా పెరటి కోళు పంపిణీ చేయాలన్నారు. మండలంలోని నిర్దేశించిన లక్ష్యాల మేరకు పశుగ్రాసం సాగు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అభ్యుదయ రైతులతో పాడి రైతులకు మెళుకువలు అందించాలని అన్నారు. నెయ్యి, కోవా, పన్నీరు వంటి పాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించి వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని తద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని చెప్పారు.

జిల్లాలో మినీ గోకులాలను 375 వరకు మంజూరు చేశామని ఇంకా 1500 వరకు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యకర సమాజానికి ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని అందుకు అవసరమైన గుడ్లు, చేపలు వినియోగం పెంచాలన్నారు. గ్రామాల్లో ప్రతీ పాడి రైతుకు గరిష్ట లాభాలు సాధించేలా వెటర్నరీ సర్జన్లు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.మన్మథరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, డి ఆర్ డి ఏ పి డి సుధారాణి, జిల్లా ఉద్యాన వన అధికారి శ్యామల, ఉప సంచాల కులు డాక్టర్ పి.రామ్మోహన్, అసి స్టెంట్ డీన్ ఆర్.రాజేశ్వరి, ఈ ఓ,డి ఎల్ డి ఏ డా,రాధాకృష్ణ,పశు సంవర్ధక శాఖ సహాయ సంచాల కులు డాక్టర్ దీనకుమార్, డాక్టర్ మాణిక్య రావు, డాక్టర్ సన్యాసిరావు, డాక్టర్ బి.శ్రీనివాసరావు,మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్,వెటనరీ అసిస్టెంట్లు,సచివాలయ పశుసం వర్ధక సహాయకులు,తది తరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగం నియమాకంపై అసహనం





**పాలకొండ,మే16, మేజర్ న్యూస్:** పాలకొండ నగర పంచాయతీలో పాలక వర్గం కు లో చర్చించకుండా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం నియమించడం పట్ల పాలక వర్గ సమావేశం లో సభ్యులు కమీషనర్ రత్న రాజు ను నీలాదీశారు. శుక్రవారం నగర పంచాయతీ చైర్మన్ మల్లేశ్వరి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ హాజరుకాగా, పాలకవర్గం సమస్యలపై ఆసక్తికరమైన చర్చలు సాగించారు. ప్రధానంగా పట్టణంలో వాటర్‌తోపాటు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై చర్చ సాగింది. దీనిపై కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు, వెలమల మన్మధరావులు కలుగు చేసుకుని తగిన సిబ్బంది ఉన్నప్పటికీ పని చేసే వారి కంటే పర్యవేక్షించే వారు సంఖ్య అధికంగా ఉందని, దానికి తోడు సచివాలయం సిబ్బంది సహకరముందన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై సాగుతున్న చర్చల్లో ఎక్కువ సింగిల్ టెండర్లు రావడంపై ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై పున: పరిశీల చేయాలన్నారు. కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కలిసి తక్కువ రూ.నిధులకు సంబంధించి ఇప్పటికీ కానిచ్చిన, మిగిలిన పనులకు పున:పరిశీలన చేయాలన్నారు. దీనిపై ఎక్కువ ప్రచారం చేయకపోవడం వలనా.. లేదా ముందు నుంచి ఉన్న కాంటాక్టు వలనన్న అనుమానం వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, దుప్పాడ పాపినాయుడులు కలిసి నగర పంచాయతీలో సమావేశానికి బుక్‌లో నోట్ చేస్తున్నది ఒక్కటి.. తీర్మాణాలు జరుగుతున్న విషయాలకు తేడా కనిపిస్తున్నాయన్నారు. నగర పంచాయతీలో ఒక కాంట్రాక్టు ఉద్యోగిని నియమకం మాకు తెలియకుండా జరిగితే.. పాలకవర్గం ఆమోదించినట్టు ప్రచారం జరుగుతుందని దీనిపై నిగ్గు తేల్చాలన్నారు. దీనిపై స్థానికంగా ఒక వ్యక్తి కలెక్టర్‌ను ఆశ్రయించారన్నారు. ఎమ్మెల్యే కలుగు చేసుకుని తాను శాసన సభ్యుని హెూదాలో సిఫార్సు చేశామన్నారు. అయితే పాలకవర్గం ఆమోదం జరిగిందని ఎందుకు ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరగా అధికారులు తెల్లముఖం వేశారు. కొద్ది సేపటి తరువాత బుక్‌లో చూపించే ప్రయత్నం చేశారు.దీనిపై కౌన్సిలర్లు సంతృప్తి చెందలేదు. మరో కౌన్సిలరు ప్రతినిధి కలుగు చేసుకుని మీరు నియమించిన వ్యక్తి అసలు అర్హత పరిశీలించారా..? అని ప్రశ్నించారు. దుప్పాడ పాపినాయుడు మాట్లాడుతూ అవినీతి కేసుల్లో కమిషనర్లు ఎసిబికి చిక్కితే.. వారి సహాయకులగా ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగం పొగొట్టుకుంటున్నారన్నారు. తరువాత కాలంలో కమిషనర్లకు ఉద్యోగం వచ్చి.. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నష్టపోతున్నారన్నారని వివరించారు. ప్రస్తుతం మీరు భర్తీ చేసిన స్థానంలో ఉద్యోగం చేయాల్సిన వ్యక్తి ఉన్నతాధికారులకు కలిసి అర్జీలు సమర్పిస్తున్న నేపథ్యంలో ఇటువంటి నియమకం సరికాదన్నారు. ఈ విషయంపై నగర కమిషనర్ రత్నరాజు మాట్లాడుతూ పాలకవర్గం ఆమోదంతోపాటు ఎమ్మెల్యే, మంత్రులు సిఫార్సు ఉందన్నారు. దీనిపై కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేస్తూ.. ఆమోదం ఉంటే చూపించాలని పట్టు పట్టారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ప్రతాప్, కౌన్సిలర్లు, కోడెం విజయకుమార్, కడగల రమణ, భాసూరు కాంతారావు,లక్ష్మీ, తుమల లక్ష్మణరావు, కె.వి.ఆర్. టి.ఎస్.ఆర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## ఫోటో కాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి



: కో జడ్పిటిసి నర్మల కుమారు

**అచ్యుతాపురం, మే 16, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో కస్తూరిబాయ్ జూని యర్ కాలేజ్ ప్రారంభించడం మండల ప్రజలకు సంతోషకరం అయితే ఎండిఓ గానీ సర్వ శిక్ష అభియాన్ వారు గానీ ప్రిన్సిపాల్ గాని నిరసనగా వ్యవహరిస్తు న్నటువంటి అధికారులు అధికారులు ప్రోటోకాల్‌ని కూడా పాటించకుండా జిల్లా పరిషత్ కోఆప్షన్ నెంబర్ ని ప్రోటోకాల్ పాటించకుండా శిలాఫలకని ఇనాగ్రేషన్ చేయడం ఇది చాలా దురదృష్టకరం ఇలాంటి తప్పుడు అధికారులపై తక్షణమే ఎంక్వయిరీ చేసి ప్రోటోకాల్ పాటించేటట్లుగా చేయాలని తక్షణమే ఇటువంటి అధికారులు సస్పెండ్ చేయాలని చెప్పేసి జిల్లా కలెక్టర్ వారిని కోరుతున్నారు అలాగే దీనిపై పిజెఆర్స్ లో కూడా సంబంధిత అధికారులపై ఫిర్యాదు కూడా చేస్తానని చెప్పేసి సందర్భంగా హెచ్చరిస్తా ఉన్నా అచ్చుతాపురం మండల కో జడ్పిటిసి నర్మల కుమార్ తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు 20 లక్షలు రూపాయలు భీమా చెక్కు అందజేత



**పాయకరావుపేట, మే 16, మేజర్‌న్యూస్:** మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన కొంకిపూడి నాగేశ్వరరావు 2023 డిసెంబరు 29 న కందిపూడి చెరువు వద్ద భారీ క్రేన్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. కొంకిపూడి నాగేశ్వరరావుకు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (మెయిన్) లో సేవింగ్ అకౌంట్ ఉంది. ఈ ఖాతా ద్వారా ఎస్ బి ఐ జనరల్ ఇన్స్యూరెన్స్ లో 1000 రూపాయలు చెల్లించి ప్రమాద భీమా పాలసీ తీసుకున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మరణించిన నాగేశ్వరావు కుటుంబానికి భీమా సొమ్ము 20,0000 లక్షలు రూపాయలు మంజూరయ్యాయి. ఈ ఇన్స్యూరెన్స్ సొమ్మును శుక్రవారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో జరిగిన ఒక కార్యక్రమంలో కొంకిపూడి నాగేశ్వరరావు భార్య కొంకిపూడి పద్మావతి (నామినీ) కి 20 లక్షలు రూపాయలు చెక్కును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అనకాపల్లి రీజనల్ మేనేజరు ఎస్ సతీష్ చంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ జనరల్ ఇన్స్యూరెన్స్ ఏరియా మేనేజరు జి సురేష్ బాబు, అనకాపల్లి జిల్లా నోడల్ ఆఫీసర్ ఎమ్ మోహన్ రెడ్డి, బ్రాంచి మేనేజరు ఎన్ రాజ్ కుమార్, ప్రమాదవశాత్తు మృతి చెందిన కొంకిపూడి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## స్టేట్ వుషూ టోర్నమెంటులో నర్సీపట్నం క్రీడాకారుల ప్రతిభ

**నర్సీపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** ఈ నెల 12 నుండి 14 వరకూ కర్నూలు లో జరిగిన రాష్ట్రస్థాయి వుషూ టోర్నమెంట్ లో నర్సీపట్నం నింజాస్ అకాడమీ కి చెందిన క్రీడాకారులు 13మెడల్స్ సాధించారు. శుక్రవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో వీరిని నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రేవతమ్మ, నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు ప్రత్యేకంగా అభినందించారు. అక్షయ రాణి, లక్ష్మి పార్వతి సీనియర్ విమెన్ విభాగంలోనూ, శ్రీరామ్, నిహాల్ సబ్ జూనియర్ విభాగంలోనూ, ప్రణీత్ సబ్ జూనియర్ విభాగంలోనూ, దివాకర్ మెన్ సీనియర్ విభాగంలోనూ గోల్డ్ మెడల్స్ సాధించారు. జి సాయి ఉమెన్ సీనియర్ విభాగంలోనూ, యు రవి కుమార్ సీనియర్ మెన్ విభాగంలోనూ, సిల్వర్ మెడల్స్ సాధించారు. సబ్ జూనియర్ బాయ్స్ విభాగంలో టి

## శ్రామికులకు రోజు కూలి 307 రూపాయలు కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలి

: సిఐటియు



**అచ్చుతాపురం, మే 16, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనులు చేస్తున్న కొండకర్ల గ్రామంలో ఈరోజు సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వం ప్రకటించిన కనీస కూలీ 307 రూపాయలు కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని పెండింగ్ ఐదు వారాలు డబ్బులు వెంటనే విడుదల చేయాలని కనీస వేతనం 600 రూ ,,, 200 రోజులు పని కల్పించాలని,ఊర్లో పనిలేక కడుపు చేత పట్టు కొని వలసలు పోయే వ్యవసాయ కూలిలకు గ్రామీణ ఉపాధిహామీ చట్టమే దిక్కు.ఉపాధి పనులు ఉండ బట్టే డిగ్రీ చదువుకున్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఈ పని కెళ్ళి బతుకుతున్నారని తెలిపారు.గతంలో ఉపాధి హామీ పనికి వెళ్ళే వారికి మంచినీళ్ళు, పనిముట్లు, నీడకోసం టెంట్, ఎండాకాలంలో మజ్జిగ, ఒవర్సీస్ ప్యాకెట్లు ఇచ్చేవారు. నేలగట్టిగా ఉంటుంది కాబట్టి సమ్మర్ అలవెన్స్, 5 కి.మీ దాటితే రాను, పోను ఛార్జీలు, ప్రతి వారం పేస్లిప్ప ఇచ్చేవారని ఇప్పుడు ఇవన్నీ తీసేశారని తెలిపారు ఉపాధి పనిలో కూలీలు ఎంత తవ్వితే అంత కూలి వస్తుంది తప్ప రోజు కూలి కాదని తెలిపారు,ఆన్లైన్ మస్టర్లు, ఇన్ని బాధలు పెట్టి పొమ్మన కుండా పొగపెట్టి కూలీలను నానా ఇబ్బందుల పెడుతున్నారని తెలిపారు. ప్రతివారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగ లక్షల కోట్లు పెద్దలకు ఇస్తున్న ప్రభుత్వాలు పేదలు పనిచేసే ఉపాధి పనికి మాత్రం నిధులు ఇవ్వపోగ.ప్రతి ఏటా నిధులు తగ్గించడం వల్ల జాబ్ కార్డులు తగ్గి పోతున్నాయని తెలిపారు. కూలీలు చేసే పని తగ్గించి కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు జేబులు నింపే పనులకు సిమెంట్ రోడ్లు, భవనాలకు డబ్బులు మళ్లించి కూలీలు కడుపులు కొడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు,కూలీలు పోరాడితేనే ఉపాధిహామీ చట్టం వచ్చిందని తెలిపారు కాబట్టి దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలిలపై ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2 లక్షల కోట్లు కేటాయించాలని సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ళు, పనిముట్లు, టెంట్, పేస్లిప్పు, మేట్లకు రూ.5/-లు పారితోషికం ఇవ్వాలి. ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్కు నిర్వహితులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సర్వే చేయడం కుదరదు |



**అచ్చుతాపురం, మే 16, మేజర్‌న్యూస్:** బార్క్ కోటర్స్ వరకు రకు 60 ఫీట్ రోడ్డును నిర్మించుటకు ఏపీఐఎస్సి వారు అచ్చుతాపురం మండల సర్వేలు జియో కాన్ వారు విఆర్ఓ గారు రైతులకు ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా రైతులు భూముల్లోకి చొరబడి సర్వే చేయడం ప్రయత్నించారు రైతులతో తక్షణమే మీటింగ్ ఏర్పాటు చేసిన తర్వాత నోటీస్ ఇచ్చి రేట్ నిర్ణయించిన తర్వాత మాత్రమే సర్వే చేయాలని అడ్డగించడం జరిగింది ఇట్లు కోల్ జడ్పిటిసి నార్మల్ కుమార్.

## ప్రకృతి వ్యవసాయ ఉత్తమ రైతులకు సన్మాన కార్యక్రమం

**అచ్చుతాపురం, మే 16, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఏం. జగన్నాథపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఉత్తమ రైతులకు సన్మానం కార్యక్రమం గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా ఎం ఏ ఓ శంకర్ గోవింద్, గ్రామ సర్పంచ్ కె. బుల్లమ్మ, బి. రాంబాబు, వి. నానాజీ, గ్రామ పెద్దలు, గ్రామ సంఘం సభ్యులు, ఉత్తమ రైతులు హాజరుకావడం జరిగింది. ఈ సమావేశంలో ఉత్తమ రైతు బి. రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని అదే విధంగా ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూసారం పెరుగుతుంది ఆరోగ్యం బాగుంటుంది ఖర్చులు బాగా తగ్గుతాయి పర్యావరణ రక్షించుకోవడానికి వీలుగా ఉంటుందని మార్కెటింగ్ లో అధిక రాబాడీ వస్తుందని చెప్పడం జరిగింది. ఎం ఏ ఓ మాట్లాడుతూ రైతులందరు ఈ వేసవిలో పి ఎం డి ఎస్ వేసుకోవాలని, నవధాన్యాలు వేయడం వల్ల కలిగిన ప్రయోజనాల గురించి వివరించి చెప్పడం జరిగింది. అనంతరం ఉత్తమ రైతులకు సన్మానం చెయ్యడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ చెయ్యడం వలన భూమి బాగుపడతాది. మన పూర్వికులు చేసిన వ్యసాయం మళ్ళీ చేయాలి అని వారి యెక్క అనుభవాలను రైతులందరికీ కూడా తెలియజేయడం జరిగింది. మీటింగ్ లో ఐదుగురు రైతులకు సన్మానం చెయ్యడం చేయడం జరిగింది ఈ. కార్యక్రమంలో ఎం ఏ ఓ గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, వి ఏ ఏ ఏ పి సి ఎం ఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం



**మునగపాక, మే 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో పీహెచ్ వైద్యాధికారిని ఎన్ విమలగిరి శుక్రవారం మూలపేట గ్రామంలో జాతీయ డెంగ్యూ దినోత్సవంపై అవగాహన ర్యాలీ, ప్రజలకు సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ విమలగిరి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని, దోమలు పెరగకుండా ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు, ఇంటిదగ్గర ఫ్రిడ్జ్ ఉన్న వాటి వెనకాల కూడా నీరు నిలవ ఉంటుందని వాటిని కూడా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు, ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని ప్రజలకు అవగాహన కలుగజేశారు, సిహెచ్ దేవకాంత, స్టాఫ్ నర్స్ సలీం, దేవకి, మూలపేట కూటమి నాయకులు ఆడారి జనార్దన్ రావు, సెక్రటరీ మొల్లేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్జేసీలో తిమిరాం విద్యార్థికి ‘5వ ర్యాంక్’

**దేవరాపల్లి, మే 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తిమిరాం గ్రామానికి చెందిన ఎలిశెట్టి హేమచంద్ర కుమార్ ఏపీఆర్జేసీ (ఎంఈసీ) ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించాడు. రాజమండ్రిలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతూ పదో తరగతి సీబీఎస్ఈలో 477 మార్కులు సాధించాడు. అదే విధంగా పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షలో 120కి 120 మార్కులు సాధించి కేటగిరి విభాగంలో 17వ ర్యాంకు సాధించాడు. హేమచంద్ర కుమార్ పలు పరీక్షల్లో ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ం



## సార్వత్రిక సమ్మె జులై 9 కి వాయిదా

**– సిటు జిల్లా ఉపాలు సూరయ్య వెల్లడి**




**కొత్తూరు మే 16, మేజర్‌న్యూస్:** కార్మికుల హక్కుల కోసం ఈ నెల 20 న తలపెట్టిన సార్వత్రిక సమ్మె ను కేంద్రంలో పరిస్థితులు చర్చించిన తర్వాత జులై 9 కి వాయిదా వేస్తున్నట్లు సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కే సూరయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పరిస్థితులు చర్చించి తర్వాత ఈ నెల 20 నిర్వహించనున్న సార్వత్రిక బంద్ జులై 9కి వాయిదా వేసినట్లు ఆయన సూరయ్య వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.జులై 9 చేపట్టే సార్వత్రిక సమ్మెలో వివిధ కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సూరయ్య విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అంగన్వాడీ, మరియు ఆశావర్కర్ల యూనియన్లు సమ్మె కు మద్దత్తు పలికాయి. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు పి రమేష్ , ధనుంజయ,యస్ ధనలక్ష్మి , యస్ గౌరి ,పి జయలక్ష్మి , కళావతి ,వెంకటమ్మ , డీ అప్పన్న ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయా డెంగ్యు దినోత్సవ ర్యాలీ



**లక్ష్మవరపుకోట, మే 16, మేజర్‌న్యూస్:** లక్ష్మవరపుకోట మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యములో శుక్రవారం జాతీయా డెంగి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డెంగీ అనేది ప్రాణతకమైన వ్యాధి అని ఇది మన ఇళ్ల చుట్టూ మురికి నీరు ఇతర వాతువుల్లో నీరు ఎక్కువ శాతం నిల్వవుండే చోట దోమలు పెరిగి ఈ దోమలు కుట్టడం వలన అధిక జ్వరం వచ్చి శరీరం లో వ్యాధినిరోధక శక్తి తగ్గి ప్లేట్ లెట్స్ పడిపోయి సకాలం లో వైద్యం అందక పోతే రోగి మరణించే ప్రమాదం ఉందన్నారు కనుక ఇంటి చుట్టూ నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకొని దోమలు ఇంటిలోకి రాకుండా దోమ తెరలు వాడుకోవాలని సూచించారు ఏడీస్ అనే దోమ కాటు వలన కలిగే ఈ వ్యాధి అరికట్టెందుకు ఒక్కటే మార్గం అని మురుగు నీరు ఇంటి చుట్టూ నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు జ్వరం వస్తే ఆలస్యము చేయకుండా డాక్టర్ ను సంప్రదించాలి అన్నారు రెండు మూడు రోజులు కంటే ఇంట్లో బయట నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మూతలు లేకుండా నీరు నిలువ వుండకూడదు అన్నారు పగటి పూట మాత్రమే డెంగీ దోమలు కుడతాయి అని జాగ్రత్తగా ఉండాలని సూచించారు దోమలు పెరగ కుండా ఎయిర్ కూలర్ లు పూలతో ట్టెలు వంటి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి శుభ్రం చేసుకొని దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో బియ్యం కుంభకోణం



**ఆమదాలవలస, మే 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఐదేళ్ల తర్వాత కూటమి ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు కాపాడుతున్నాయని రిటైర్డ్ తహశీల్దార్, కళింగ సంఘ నేత, తెలుగుదేశం పార్టీ నాయకుడు పేడాడ జనార్ధనరావు అన్నారు. ఆముదాలవలస మండలం శ్రీహరిపురంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 8న కార్డుల మంజూరుకు అవసరమైన దరఖాస్తుల ప్రక్రియను ప్రజలు మరింత వినియోగించుకోవాలన్నారు. కొత్తరేషన్ కార్డులు, మార్పులు, చేర్పులు, విభజన, కార్డుల అప్పగింత, చిరునామా మార్పు, ఆధార్ అనుసంధానంలో జరిగిన తప్పుల సవరణ వంటి ఆరు ప్రధాన అంశాలతో కొత్తగా స్మార్ట్ కార్డుల జారీ కానుందన్నారు. ఈకేవైసీ ద్వారా భౌతికంగా అన్ని డాక్యుమెంట్ల సమర్పణ లేకుండా ఆధార్ ఆధారంగా , మ్యాపింగ్ పరిధిలో లబ్దిదారుల గుర్తింపు వంటి అంశాలు ఉంటాయని అన్నారు. దీనివలన లక్షలాది మందికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే బియ్యం కూడా లభిస్తాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం బియ్యం కుంభకోణంలో మునిగిపోగా, ఈ కూటమి ప్రభుత్వం కార్డులు మంజూరు చేస్తూ పేదలను ఆదుకుంటోందని అన్నారు. ఈయనతో టీడీపీ నాయకులు కూన అప్పలనాయుడు, కిల్లి శేషు,చింతాడ బలరామ్ ప్రసాద్, సీపాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె గ్రామాలకు పక్కా రహదారులు

**-రహదారుల నిర్మాణంలో నిబంధనలను పాటించండి**

**-సీసీ రోడ్ల పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కూన రవికుమార్**



**సరుబుజ్జిలి, మే 16, మేజర్‌న్యూస్:** పల్లె గ్రామాలకు పక్కా రహదారులు నిర్మిస్తామని ఆమదాలవలస ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలంలో కొత్తకోట జంక్షన్ వద్ద ఏపీ రోడ్డు నుంచి కొత్తకోట గ్రామానికి రూ. 1.47 కోట్లతో నిర్మించనున్న సిసి రహదారుల పనులకు, ఏబీ రోడ్ నుంచి నక్కల పేట గ్రామానికి రూ. 62 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు లేని గ్రామాలకు కూటమి ప్రభుత్వ హయాములో రహదారి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పల్లెకు మంజూరు చేస్తున్న పక్కా రహదారుల నిర్మాణాలలో నిబంధనలు పాటించి భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా రహదారుల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారి నుండి గ్రామాలకు వెళ్లే సి సి రహదారులు నిర్ణీత వెడల్పు పరిమాణంలో నిర్మాణాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ ద్వారా గ్రామాలలో వీధి, సిసి రహదారులు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నాయని అన్నారు. వివిధ పథకాల నిధులతో ప్రతి గ్రామానికి సిసి రహదారి, బిటి రహదారి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, టిడిపి నాయకులు పల్లి సురేష్, అంబల్ల రాంబాబు, తర్లాడ సురేంద్ర, సర్పంచ్ సురవరపు జగదీశ్వరరావు, సురవరపు చంద్రశేఖర్, బాల రామకృష్ణ పాల్గొన్నారు.

## సెమీ ఫైనల్లో చింతాడపై నరసన్నపేట విజయం



**ఆమదాలవలస, మే 16, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో కళాశాల మైదానంలో జరుగుతున్న ఎమ్మెల్యే కప్ టి-20 క్రికెట్ టోర్నమెంట్లో సెమీఫైనల్ లో చింతాడ జట్టుపై మూడు వికెట్ల తేడాతో నరసన్నపేట జట్టు విజయం సాధించింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చింతాడ జట్టు 16 ఓవర్లలో 96 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. తరువాత బ్యాటింగ్ దిగిన నరసన్నపేట జట్టు 9 ఓవర్లలోనే టార్గెట్ చేదించి విజయం సాధించారు. ఈనెల 22వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఆముదాలవలస కళాశాల మైదానంలో నిర్వహించబడును. సీఎం సీసీ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు సెమీ ఫైనల్ దశకు చేరుకున్నాయి. మొదటిసారిగా సెమీ ఫైనల్ కు నరసన్నపేట జట్టు చేర్చువైంది. ఈ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా శివాని ఇంజనీరింగ్ కాలేజీ కరెస్పాండంట్ సనపల రాజా హాజరై విజేతలను అభినందించారు. టోర్నమెంట్ నిర్వాహకులు విద్యాసాగర్, లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

## మినివ్యాన్ బోల్తా... ఏడుగురుకు గాయాలు



**కోటబొమ్మాళి, మే 16, మేజర్‌న్యూస్:** మండలం హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ సమీపంలో జాతీయరహదారిలో శుక్రవారం నరసన్నపేట నుండి టెక్కలి వైపు వెలుతున్న లగేజ్ మినీ వ్యాన్ బోల్తా పడడంతో డ్రైవర్ తో పాటుగా మరో ఆరుగురుకు గాయలాయ్యాయి. నరసన్నపేట నుండి టెక్కలి మండలం భూరగాం గ్రామంకు లోడ్ నిమిత్తం వెళుతూ ముందుగా వెళుతున్న లారీను ఓవర్టేక్ చేసే సందర్భంలో నరసన్నపేట మండలం, దేసివానిపేట గ్రామానికి చెందిన లగేజ్ వేన్ డ్రైవర్ లిమ్మాడ ఉమ స్టీరింగ్ అదుపుచేయలేక పోవడంతో రోడ్డుకు ఎడమ వైపు బోల్తా పడిరది. అందులో ఉన్న కూలీలు పట్ట లోకేష్, జీవన్, ప్రసన్న, చరణ్‌లతో పాటుగా మరొకరికి చిన్న చిన్న గాయాలయ్యాయి. డ్రైవర్ ఉమకు కుడి తొడ మరియు కుడి చేయి ఫ్రాక్చర్ అయ్యాయి. వీరందరినీ హైవే 4 పెట్రోలింగ్ సిబ్బంది నరసన్నపేట గొలివి మోహన్ ఆసుపత్రికి తరలించారు.

## కూలిపోయిన సూపర్ పాస్ వంతెన



**నందిగాం, మే 16, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం ఆనందపురం గ్రామం వద్ద వంశధార కాలువ పై ఉన్న సూపర్ పాస్ (SP) వంతెన శుక్రవారం ఉదయం కూలిపోయింది.లారీ వెళ్తున్న సమయంలో ఈ బ్రిడ్జి కూలిపోయింది.ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడం తో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ వంతెన మీదుగా హరిదాసుపురం,కామధేనువు, కనితివూరు, మాదిగాపురం,బోరుభద్ర,పెద్ద బాణా పురం,గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.ఈ వంతెన త్వరగా పునరిద్దిరించమని ఆయా గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# బిల్డింగ్ సొసైటీ స్థలంలో అపార్ట్మెంట్ నిర్మాణం అక్రమమే...

- సుడా అప్రూవల్ లేకుండా నిర్మించడం వాస్తవం.
- ఆక్రమణలు అధిక శాతం టిడిపి సానుభూతిపరులవే.
- వాస్తవాలు టిడిపి నాయకులు గ్రహించాలి.

: సుడా మాజీ చైర్ పర్సన్ ప్రతినిధి కోరాడ చంద్రభూషణ గుప్తా..




**నరసన్నపేట, మే 16, మేజర్‌న్యూస్:** ఈనెల 14వ తేదీన నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు బిల్డింగ్ సొసైటీ భూములలో నిర్మాణాలు , నరసన్నపేట పట్టణంలో ఆక్రమణలు, అవినీతి ఆరోపణలపై, ప్రెస్ మీట్ లో విమర్శించడం పట్ల స్థానిక వైసీపీ నాయకులు శుక్రవారం వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ సుడా చైర్మన్ ప్రతినిధి, మాజీ ఉపసర్పంచ్ కోరాడ చంద్రభూషణ్ గుప్తా టిడిపి నేతల విమర్శలను తప్పు పట్టాలని కాదని, విమర్శలు మా ఉద్దేశం కాదని, వాస్తవాలు తెలియజేయాలనే సంకల్పంతో ఈ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. నరసన్నపేట పట్టణంలో జరిగిన ఆక్రమణలపై టిడిపి నాయకుల మాటలలో 50% ఆక్రమణలు వైసిపి హయాంలో జరిగాయని అనడంతో మిగిలిన 50% టిడిపి హయాంలోనే జరిగాయని ఒప్పుకున్నట్లు కదా అని ప్రశ్నించారు? 50% ఆక్రమణలు వైసిపి హయాంలో జరిగిందని అనడానికి టిడిపి నేతల దగ్గర ఉన్న లెక్కలు ఏంటి? పేటలో జరిగిన ఆక్రమణల్లో 70 శాతం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులే ఉన్నారని,అన్ని (ఆధారాలు) వాస్తవాలు తన దగ్గర ఉన్నాయని చంద్రభూషణ గుప్తా అన్నారు. కావాలంటే డోర్ టు డోర్ ఎంక్వైరీ చేసి వాస్తవాలు తెలుసుకోవచ్చని సూచించారు.

**బిల్డింగ్ సొసైటీ స్థల వివాదం::** ఇందిరా నగర్ బిల్డింగ్ సొసైటీ స్థలంలో నిర్మిస్తున్న అపార్ట్మెంట్ వివాదం ఈనాటిది కాదని 1991లో గొండు రామన్న కు బిల్డింగ్ సొసైటీ ఆ స్థలాన్నికేటాయించిందని, ఆనాటి నియమాల ప్రకారం ఆరు నెలల్లోగా నిర్మాణాలు చేయాలని, లేనియెడల బిల్డింగ్ సొసైటీ కు ఆ స్థలం సంక్రమిస్తుంది అనే నిబంధన ఉందని, 2004 వరకు అక్కడ నిర్మాణాలు జరగకపోవడంతో ఆనాటి బిల్డింగ్స్ సొసైటీ ప్రెసిడెంట్ కిష్టప్ప గారు గొండు రామన్నకు నోటీసు జారీ చేశారని, ఎందుకు క్యాన్సిల్ చేయకూడదని సూచించాలని ఆ నోటీసులో పేర్కొన్నట్లు గుప్తా అన్నారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వేరువేరు పేర్లతో రిజిస్ట్రేషన్ చేసి బిల్డింగ్ సొసైటీ సభ్యులకు ఎటువంటి సమాచారం లేకుండా, (తెలియకుండా )క్యాన్సల్ అయిపోయిన స్థలానికి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారో? (చేశారో) టిడిపి నేతలకే తెలియాలని అన్నారు. ఆ రిజిస్ట్రేషన్ లో కూడా పాయింట్ ఎనిమిదిలో గృహ అవసరాల నిమిత్తమే ఆ స్థలాన్ని రామన్న కుటుంబ సభ్యులు ఉపయోగించాలని, కమర్షియల్ గా వినియోగించకూడదని, డెవలప్మెంట్ రిజిస్ట్రేషన్ చేయకూడదని అప్పటి రిజిస్టర్ సూచించారు. ఇప్పుడు అపార్ట్మెంట్ ఎలా నిర్మిస్తారు? దీనికి టిడిపి నేతలు సమాధానం చెప్పాలి.

**సుడా అప్రూవల్ వివాదం::** సుడా అప్రూవల్ ఉందని చెప్పడం ఆస్యాస్పదము కాదా? అని గుప్తా ప్రశ్నించారు. సుడా అప్రూవల్ ఉంటే స్టాప్ వర్క్ ఆర్డర్ (సుడా) ఎందుకిస్తుంది? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన పంచాయితీ ఈవో ఒక్కసారైనా బిల్డింగ్స్ సొసైటీ స్థలములో నిర్మిస్తున్న బిల్డింగులను ఆపగలిగారా? ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు వద్ద భయపడి ఏ చర్యలు తీసుకోలేకపోతున్నారు. అనేదానికి చక్కటి ఉదాహరణ ఇది. సుడా అనుమతులతో నిర్మాణాలు చేస్తున్న పాగోటి రాజారావు బిల్డింగ్ దగ్గర పంచాయితీ చేపట్టిన చర్యలు బిల్డింగ్ సొసైటీ స్థలంలో అపార్ట్మెంట్ నిర్మాణం దగ్గర ఎందుకు తీసుకోలేకపోయారు?..

**టిడిపి నేతల సమాధానం చెప్పాలి.** మిగతా అపార్ట్మెంట్ లకు ఈ నిబంధన వర్తించవని టిడిపి నాయకులు అన్నారు కదా. బిల్డింగ్ సొసైటీ నియమాల ప్రకారము సొసైటీ స్థలంలో నిర్మాణాలు చేపట్టిన వారు ఎన్‌ఓసీ తీసుకోవాలి, దాని ప్రకారమే మిగతా అపార్ట్మెంట్లు నిర్మించారు. చింతు రామారావు నివసిస్తున్న అపార్ట్మెంట్ కూడా బిల్డింగ్ సొసైటీ నుండి ఎన్ ఓ సి తీసుకొని, పంచాయతీ నుండి జి ప్లస్ టు అప్రూవల్ తీసుకొని నిర్మించారు. ఇప్పుడు నిర్మిస్తున్న అపార్ట్మెంట్ వారు కూడా బిల్డింగ్ సొసైటీ ఎన్ ఓ సి తీసుకొని, అప్రూవల్ తెచ్చుకొని పనులు నిర్వహించుకోవచ్చు కదా! భయం ఎందుకు? ఊన్నా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌ఓసి ఇచ్చేందుకు డబ్బులు అడిగారని, అందుకే ఎన్‌ఓసి రాలేదని అన్నారు. బిల్డింగ్ సొసైటీ సభ్యులు ఎన్‌ఓసీకి డబ్బులు అడిగితే వారి పేర్లు బయట పెట్టొచ్చు కదా?.. మరో నాయుకులు జామి వెంకటరావు మాట్లాడుతూ ప్రెస్ మీట్ లో కూర్చున్న నాయకుల పై ఎవరి మీద అయినా ఆరోపణలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. దానికి సమాధానం మీ గుండెల పైన మీరు చెయ్యవేసుకుని చెప్పండి. ప్రజలకు తెలుసు, నరసన్నపేటలోని ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణల సమాచారం నా దగ్గర ఉంది. విమర్శలు చేయడం అనేది తమ ఉద్దేశము కాదని, విజ్ఞతతో ఆలోచించి విషయపరిజ్ఞానాన్ని సంపాదించి, నాయకులుగా విశ్వాసం కలిగే సమాచారాన్ని ప్రెస్ మీట్ లో ప్రజల ముందు ఉంచితే బాగుండేది. సరైన సమాచారంతో ప్రెస్ మీట్ నిర్వహిస్తే ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నం కావని, నాయకులుగా ఎదగాలనుకున్నవారు విషయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని కోరాడ చంద్రభూషణ గుప్తా హితవు పలికారు. ఈ పత్రిక సమావేశంలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీదర్, జడ్పిటిసి ప్రతినిధి చింతు రామారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, బొరిగివలస సర్పంచ్ బగ్గు రమణయ్య, వైకాపా నేతలు బొబ్బాది ఈశ్వరరావు, బంకుపల్లి లోకనాథ్ శర్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఇద్దరు మృతి



**కోటబొమ్మాళి, మే 16, మేజర్‌న్యూస్:** మండలం చలమయ్యపేట గ్రామ సమీపంలో జాతీయ రహదారిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాధంలో చలమయ్యపేట గ్రామానికి చెందిన అంగ అప్పన్న (45), చెల్లూరి మల్లేశ్వరరావు (45)లు మృతి చెందారు. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం మృతులు ఇద్దరు కోటబొమ్మాళి నుంచి ద్విచక్రవాహనము పై చలమయ్యపేటకు వెలుతుండగా రోడ్డు దాటే క్రమంలో వేగంగా వెలుతున్న కారు ఢీకొనడంతో అప్పన్న, మల్లేశ్వరరావులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని తొలుత టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మల్లేశ్వరరావు గురువారం రాత్రి మృతి చెందగా, మెరుగైన వైద్యం కోసం అప్పన్నకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అప్పన్న శుక్రవారం మృతి చెందారు. మల్లేశ్వరరావుకు భార్య పార్వతి, ఇద్దరు కుమారులు సాయి, శ్రీహరిలు ఉండగా, మృతుడు అప్పన్నకు భార్య లక్ష్మి, కుమారుడు మహేష్, కుమార్తె స్వాతిలు ఉన్నారు. దీనిపై స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా ఈనెల 18 నుంచి చలమయ్యపేట గ్రామంలో మూడురోజులు పాటు జరగనున్న శ్రీపొలపోలమ్మతల్లి గ్రామదేవత ఉత్సవాలు కోసం గ్రామమంతా సిద్దంగా ఉన్న తరుణంలో ఆలయ ధర్మకర్త అంగ అప్పన్న, గ్రామానికి చెందిన మల్లేశ్వరావులు రోడ్డు ప్రమాధంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. దీంతో యేడాది పాటు ఈ ఉత్సవాలు వాయిదా వేశారు గ్రామస్థులు.

## ఉచిత కుట్టు మిషన్ యూనిట్ కేంద్రం ప్రారంభించిన -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, 16 మే, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, దండు లక్ష్మిపురం గ్రామంలో మహిళ సోదరిమణులకు ఆర్థికంగా ఆదుకోవాలని అనే దృక్పథంతో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ద్వారా ఉచిత కుట్టు మిషన్ యూనిట్ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కి మహిళ సోదరీమణులు పుష్పగుచ్చంలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరంఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం సోదరీమణులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.అనంతరం రమణమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మహిళ పక్షపాతి అని ప్రతి రంగం లోను మహిళలు ఆర్థికంగా ముందంజలో ఉండాలని దృక్పథంతో చేయూతను అందజేస్తూ మహిళలు పెద్దపీట వెయ్యడం జరుగుతుంది అని కావున ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఆర్థికంగా ముందంజలో ఉండాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# డెంగ్యూ పై అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, మే 16, మేజర్‌న్యూస్:** డెంగ్యూ వ్యాధి పై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి 7 రోడ్డు జంక్షన్ వరకు నిర్వహించే ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టర్ అనిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరం నుండి డెంగ్యూ కేసులలో హెచ్చు తగ్గులు ఉన్నప్పటికీ ఇంతవరకు జిల్లాలో డెంగ్యూ నిర్ధారిత మరణాలు నమోదు కాలేదన్నారు. 2021లో 117 కేసులు, 2022లో 89 కేసులు, 2023లో 54 కేసులు, 2024లో 67 కేసులు, 2025 లో ఇంతవరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి డెంగ్యూకు సంబందించి నిర్ధారణ (ఎలీషా) పరీక్షల కోసం పంపిన రక్త సీరం నమూనాలు జిల్లా ఆసుపత్రి శ్రీకాకుళంలో, జిల్లా ఆసుపత్రి, టెక్కలిలో మాత్రమే నిర్ధారణ చేస్తారని వివరించారు. డెంగ్యూ అనే వ్యాధి ఏడిస్ అనే దోమకాటువలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు.



**డెంగ్యు వ్యాధి లక్షణాలు:**అకస్మాత్తుగా కండరాలు కీళ్ల నొప్పులతో కూడిన జ్వరం వచ్చుట. కళ్ళు కదపలేని స్థితిలో కండ్ల నొప్పి వచ్చుట. శరీరం పై చిన్నపాటి దద్దుర్లు వచ్చుట. చిగుర్లు, ముక్కు, మలం ద్వారా రక్తం పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుని సంప్రదించాలన్నారు. డెంగ్యూకు ఎలాంటి ప్రత్యేకమైన మందులు లేవని, లక్షణాలను ఆధారంగా వైద్యుడు చికిత్స చేయుదురు. డెంగు పరీక్షలు ప్రాథమికంగా అన్ని ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలులో ముందుగా NS1 RDT కిట్స్ ద్వారా పరీక్ష జరిపి అందులో డెంగ్యూ వైరస్ ను గుర్తించి వాటియొక్క సీరం శాంపిల్ ను కూడా నిర్ధారణ కొరకు SSSHకు (శ్రీకాకుళం మరియు టెక్కలి) కు పంపించడం జరుగుతుంది. డెంగు వ్యాధికి నిర్దిష్టమైన చికిత్స లేదు కావున లక్షణాలు ఆధారంగా చికిత్సను వైద్యుని ద్వారా పొందాలని చెప్పారు. డెంగ్యూ వచ్చాక బాధపడడం కంటే రాకుండా నివారణ చర్యలను పాటించడం ాంతంలో పాజిటివ్ వస్తే చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. దోమలపై దండయాత్ర చేసి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ విధిగా డ్రై డే ను పాటించాలని పేర్కొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో డెంగ్యూ నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత, జిల్లా మలేరియా అధికారి పి.వి. సత్యనారాయణ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, పబ్లిక్ హెల్త్ డాక్టర్ సుధీర్, రెడ్ క్రాస్ సొసైటీ నుండి చైతన్య, సత్యనారాయణ, ఇంటర్నేషనల్ రోటరీ కో ఆర్డినేటర్ శాసన జోగినాయుడు, సంఘసేవకులు మంత్రి వెంకట స్వామి, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దోచుకోవడం..దాచుకోవడం కోసమే అధికారం .....ఇది జగన్ నైజం......



**చీపురుపల్లి, మే 16, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దోచుకోవడం, దాచుకోవడం కోసమే అధికారం చేపట్టారని, ప్రజా సంబంధాలను పట్టించుకోలేదని, ఇది జగన్ నైజమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. మండలంలోని పర్ల గ్రామానికి చెందిన సైనిక ఉద్యోగి చందక గోవింద్ కు మంజూరు చేసిన రూ.ఐదు లక్షల మొత్తానికి చెందిన ప్రభుత్వ ఉత్తర్వులను అతని కుటుంబ సభ్యులకు కళా వెంకటరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక శిక్షణలో ప్రమాదవశాత్తు మృతిచెంది ఐదేళ్లు గడిచినా ప్రభుత్వ పరంగా ప్రకటించిన, చెల్లించాల్సిన మొత్తాన్ని గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం చెల్లించకుండా కాలయాపన చేసి గంజాయి, మద్యం వ్యాపారాలు సాగించిన వ్యక్తి జగన్ అని ఎద్దేవా చేశారు. కేవలం ప్రజా ధనాన్ని దోచుకోవడానికి, దాచుకోవడానికి మాత్రమే అధికారంలోకి జగన్ వచ్చినట్టు చెప్పారు. అందులోని భాగంగానే మద్యం వ్యాపారాలు సాగించినట్టు గుర్తు చేశారు. ఐదేళ్లలో మద్యం తాగి లివర్లు పాడైతే వారికోసం ప్రత్యేక వార్డు కూడా కేటాయించిన ఘనత గత వైసీపీ ప్రభుత్వంకే చెల్లిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతీయులంతా ఏకతాటిపైకి వచ్చారని, ప్రపంచానికి ఉగ్రవాద ముప్పు పాకిస్తాన్ ద్వారా పొంచి ఉందన్న విషయం భారత్ స్పష్టం చేసిందన్నారు. పాక్ ఉగ్రకార్యకలపాలను తిప్పి కొట్టిన భారత సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, బలరాం, రామచంద్రుడు, గవిడి నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలనుంచి వినతులు స్వీకరించి పరిష్కరించారు.

## అంతర్ల గ్రామంలో బస్సు షెల్టర్ ఆక్రమణపై ఫిర్యాదు



**చింతపల్లి, మే 16, మేజర్ న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లో నీ అంతర్ల గ్రామంలో బస్సు షెల్టర్ స్థలం ఆక్రమణ ప్రయత్నాన్ని, స్థానిక యువకులు అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి కూతవేటు దూరంలో వున్న అంతర్ల గ్రామంలో ఉన్న బస్సు షెల్టర్ ను జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 516ఈ) విస్తరణ పనుల నేపథ్యంలో తొలగించారు. ఆ బస్సు షెల్టర్ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నించారు. దీంతో గ్రామంలో కలకలం రేగింది. ఈ ప్రయత్నాన్ని స్థానిక యువకులు వ్యతిరేకించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎన్ హెచ్ 516-ఈ విస్తరణ పనుల్లో భాగంగా అంతర్ల గ్రామంలో ఉన్న బస్సు షెల్టర్ ను తొలగించారు. ఈ నిర్మాణం కొంత కాలం ఆలస్యం కావడం తో, ఆ స్థలాన్ని కొందరు వ్యక్తు లు ఆక్రమించేందుకు యత్నిం చారు. దీనిని గమనించిన స్థానిక యువకులు వెంటనే ఈ చర్యను వ్యతిరేకించి, గ్రామ ప్రజల సౌకర్యం కోసం ఉద్దేశించిన బస్సు షెల్టర్ స్థలాన్ని కాపాడేందుకు ముందుకొచ్చారు.విషయం తెలుసుకున్న యువకులు స్థానిక తహసిల్దార్ (ఎంఆర్ఓ), పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై స్థానికులు మాట్లాడుతూ, బస్సు షెల్టర్ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఎంతో అవసరమని, దానిని కబ్జా చేసే ప్రయత్నాలు చేయడం గ్రామ అభివృద్ధికి విఘాతం కలిగిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. యువకుల చొరవ, అధికారుల సత్వర స్పందనతో బస్సు షెల్టర్ స్థలం ఆక్రమణ ప్రమాదం నుంచి బయటపడినట్లు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో బస్సు షెల్టర్ నిర్మాణాన్ని పూర్తి చేసి, గ్రామ ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# మోడి టొయోటా గ్రామీణ మహోత్సవం

## - ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి స్వాతి శంకర్



**శ్రీకాకుళం, మే 16, మేజర్‌న్యూస్:** టొయోటా కార్లు అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ధరకు అందిస్తూ, నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటిస్తున్నాయని స్వాతి శంకర్ పేర్కొన్నారు. మండలంలోని ఎనభయ్ అడుగుల కూడలిలో మోడీ టొయోటా గ్రామీణ మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని స్వాతి శంకర్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నూతన వాహనాలు మూడు రోజులు పాటు ప్రదర్శనలో ఉంటాయని, టయోటా వారు అందిస్తున్న కార్లులో బడ్జెట్ నుండి, హై బడ్జెట్ వరకు అందరికి అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మూడు రోజుల ఆఫర్లను పొంది వాహనాలను కొనుగోలు చేయాలన్నారు. మోడీ టయోటా వైస్ ప్రెసిడెంట్ పిబి.ఆచారి మాట్లాడుతూ వాహనంపై సుమారుగా ఒకటిన్నర లక్షల రూపాయలు తగ్గింపు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పృథ్వి, సుదీర్, రవి, శివ, భాష, సర్పంచ్ గుండ భాస్కర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం...

## - నేటితో బ్రహ్మోత్సవాల ముగింపు..

**నరసన్నపేట, మే 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం లో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా అలివేలు మంగమ్మ వెంకటేశ్వర, సీతారాములు, శివ పార్వతిదేవి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి దంపతులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ప్రధాన అర్చకులు సాయి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది దంపతులు పాల్గొన్నారు. గత నెల 7వ తేదీ నుండి నేడు జరిగిన కళ్యాణోత్సవంతో బ్రహ్మోత్సవాల కార్యక్రమం ముగింపు జరిగింది. వేలాది మంది భక్తులు పాల్గొన్న బ్రహ్మోత్సవాల నిర్వహణ, వివిధ వాహన సేవలు, విశేష పూజలతో స్వామివారి నిత్య పూజోత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు. ఈ కళ్యాణోత్సవం నిర్వహణకు బ్రహ్మోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



## వేతన దారుల మస్తర్లు ఆన్లైన్లో డిలీట్ చేసిన వ్యక్తిపై చర్యకు డిమాండ్



**రావికమతం, మే 16, మేజర్‌న్యూస్:** మండలంలో మరుపాక వెలగబంద చెరువులో పనుల్లో పాల్గొన్న వేతన దారుల మస్తర్లను మాయం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మరుపాక ఎంపిటిసి ముచ్చ సూర్యనారాయణ డిమాండ్ చేశారు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గతనెలలో వెలగబంద చెరువులో సుమారు 140 మంది వేతన దారులు ఆరు రోజులు పనులు పాల్గొన్నారని తెలిపారు. వీరికి సంబంధించి ఈ సమయంలో నమోదు చేసిన ఈ మస్టర్లు ఆన్లైన్లో డిలీట్ అయిపోయాయని ఈ కారణంగా వేతనం మంజూరు కాలేదని వేతనదారులు ఫిర్యాదు చేశారన్నారు . ఈ మేరకు అధికారులు విచారించి తమ వద్దన్న రికార్డులతో కూలీలకు ఆరు రోజులు వేతనము మంజూరు చేశారని తెలిపారు. అయితే ఆన్లైన్లో ఈ మస్తర్లు డిలీట్ చేసిన వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆనాడే తాను డిమాండ్ చేశానని దీనిపై ఎటువంటి చర్య తీసుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఈకేవైసీ , బ్యాంకు లింకేజ్, తదితర పనులకు రైతులను సచివాలయాలకు తరలిరావాలన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ ల పై సర్పంచులు ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృత సరోవర్ పథకంలో ప్రతి గ్రామపంచాయతీలో చెరువులు అభివృద్ధికి ఉపాధి నిధుల మంజూరు అవుతాయని ప్రతిపాదనలు పంపాలని ఏపీవో చిన్నారావు తెలిపారు కుముందానిపేట, రావికమతం లలో విద్యుత్తు సరఫరా సమస్యలు పరిష్కరించకపోవడం పట్ల అయ్యా గ్రామాల సర్పంచులు మండిపడ్డారు. కోట్లాది రూపాయలు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తున్నప్పటికీ డ్వాక్రా గ్రూపు సభ్యులు ఆర్థికంగా స్థిర పడలేదని ప్రభుత్వం గుర్తించిందని ఏపీవో ఈశ్వరరావు తెలిపారు. ఇకపై ఆదాయ అభివృద్ధి పథకాలు నిర్వహించే మహిళలకు మాత్రమే డ్వాక్రా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎండిఓ వెంకన్న బాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు భవాని ప్రసాద్, వెంకటరమణలు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగు - నేల తల్లి బాగు



**బొబ్బిలి, మే 16, మేజర్‌న్యూస్:** బొబ్బిలి డివిజన్ బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ నవధాన్యాలు విత్తనాలు శుక్రవారం మార్కెట్ యార్డ్ లో గౌరవ ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబినాయన)ఆధ్వర్యంలో నవధాన్యాలు సాగు పైన విస్తృత కార్యక్రమం నిర్వహించించడం జరిగింది. ఈరోజు మొత్తం 23 రకాలు విత్తనాలు తో 12 కేజీలు ఒక్క కిట్టు చొప్పున సమక్షంలో చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ పిఎండిఎస్ నవధాన్యాల యొక్క ఉపయోగాలను రైతులకు చెప్పడం జరిగింది. అలాగే ప్రతి ఒక్క రైతు ఎకరానికి 18 నుండి 30 రకాల విత్తనాలతో 10 నుండి 12 కేజీలు నవధాన్యాలు వేయాలని చెప్పడం జరిగింది. అదేవిదంగా బేబినాయన మాట్లాడుతూ ఒక్కో రకం విత్తనం ప్రాముఖ్యత గురించి వాటి ఉపయోగం గురించి భూమాత ఆరోగ్యం గురించి నేలలు సారవంతం గురించి రైతులు తో అధికారులు తో సంభాషించటం జరిగింది. అనంతరం మొత్తం 23 రకాలు విత్తనాలు తో 12 కేజీలు ఒక్క కిట్టు చొప్పున MLA గారి సమక్షంలో చేయటం జరిగింది. తదుపరి ఎమ్మెల్యే బేబినాయన గారి సమక్షంలో రైతులు కు విత్తనాలు కిట్స్ సరఫరా చేయటం అందజేశారు. ఈ కార్యక్రమం లో డిపిఎం ఆనంద్ రావు, వ్యవసాయ శాఖ ఏడీ శ్యామ్ సుందర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, విఎఎలు ఈ కార్యక్రమం లో జగన్నాథ్ పురం, కృష్ణ పురం, కోమటి పల్లి, బూర్జ వలస సర్పంచ్ లు, ఎంపిటిసి లు అలాగే గొల్లపల్లి కౌన్సిలర్ లు వార్డ్ మెంబెర్స్ రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరు కావటం జరిగింది.

## పార్వతీపురం ఎమ్మెల్యే పై తహాసిల్దార్ ఫిర్యాదు

**పార్వతీపురం, మే 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చందర్ బూతు పదజాలంతో స్థానిక తాసిల్దార్ ను దూషించారని ఆమె శుక్రవారం జిల్లా కలెక్టర్కు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ సమస్యలను సక్రమంగా ఎప్పటికప్పుడు పూర్తి చేయకపోవడంతో రెవెన్యూ సమస్యలపై ఆమె స్థాయిలో పనిచేయడం లేదని స్థానిక ఎమ్మెల్యే జాబితా ఆగ్రహించి పదజాలంతో చరవాణిలో దూషించారనే ధపంతో ఆమె పార్వతిపురం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు , పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవ రెడ్డి కి చేసినట్లు ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## సారా రహిత గ్రామంగా అప్పయ్యపేట



**నెల్లిమర్ల, మే 16, మేజర్ న్యూస్:** మండలం లోని కొత్తపేట పంచాయతీ పరిధి అప్పయ్య పేటని సారా రహిత గ్రామంగా తీర్మానిస్తున్నట్లు నవోదయ 2.0 కమిటీ ప్రకటించింది. ఈ మేరకు గ్రామంలో కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా అప్పయ్యపేట గ్రామంతో పాటు కొత్తపేట పంచాయతీలో ఒక్క సారా కేసు కూడా నమోదు కాలేదన్నారు. ముఖ్యంగా అప్పయ్యపేటలో సారా తయారీ, విక్రయాలు, వినియోగం అస్సలు లేదన్నారు. సారాయి వల్ల కలిగే నష్టాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం వల్లనే ఈ విధమైన ఫలితాలు సాధించినట్లు చెప్పారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐ వెంకటరావు, గ్రామ సర్పంచ్ అట్టాడ శ్రీను, వీవోఏ వసంత, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## మల్లీవీడు - గనివాడ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**లక్కవరపుకోట, మే 16, మేజర్‌న్యూస్:** ఎల్.కోట మండలంలోని మల్లివీడు గ్రామం నుంచి గనివాడ గ్రామాలను కలిపే కనెక్టింగ్ రోడ్డు పనులకు ఎస్.కోట శాసనసభ్యురాలు శ్ కోళ్ల లలిత కుమారి శుక్రవారం శంకుస్థాపన చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తున. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్ని గ్రామాలలో ప్రజలకు ఉపయోగ పడే అనేక అభివృద్ధి పనులు సరేవేగంగా సాగుతున్నాయి అని తెలిపారు..నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌళిక సదుపాయలు కల్పనలో భాగంగా రోడ్డులను నిర్మిస్తున్నామని తెలిపారు.రాష్ట్రం మొత్తం లో ప్రతి చోట ఇదే పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు చౌక్కాకుల మల్లునాయుడు,మాజీ జీడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానవీయత ఆధ్వర్యంలో చలివేంద్రం



**చీపురుపల్లి, మే 16, మేజర్‌న్యూస్:** మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. రోగులు అధిక సంఖ్యలో రావడంతో మంచినీళ్ల అవసరం ఉందని గ్రహించి చలివేంద్రం ఏర్పాటు చేశామని సంస్థ అధ్యక్షులు గోవిందరాజులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి సుధీర్, వైద్య సిబ్బంది సింహాచలం, నాగమణి, ట్రస్ట్ సభ్యులు డి ఆర్ ప్రసాద్ రావు, పనస రవి, గుడివాడ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జూతాడకొండ పిహెచ్‌ఏ పరిధిలో ఏసిఎం 5% పిచికారి



**గుమ్మలక్ష్మీపురం, మే 16, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మిపురం మండలం, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇరిడి గ్రామసచివాలయం లోని కొత్తగూడ గ్రామం మరియు వసతి గృహము నందు, జోల్లగూడ గ్రామాల్లో రానున్న రోజులలో జ్వరాలు ప్రభలకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ గ్రామాలలో ఏసీయమ్ 5% ద్రావణం పిచికారి చేశారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు తమ ఇళ్లల్లోనూ, ఇళ్ల పరిసర ప్రాంతాల్లోనూ ఏసీఎం 5% ద్రావణాన్ని పిచికారి చేయించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలొ ఎల్విన్ పేట సబ్ యూనిట్ అధికారి మోహన రావు,హెల్త్ సూపర్ వైజర్ శ్రీను, ఆరోగ్య సహాయకులు ఎస్.వి. ప్రకాష్, ఏ ఎన్ ఎం లు పి.జ్యోతి లక్ష్మి, ఆశ కార్య కర్త విజయ, ప్రమీల పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మే 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు.పట్టణం మరియు పలు మండలాలు నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సీబీఎం బాలికల పాఠశాలను యదాతథంగా కొనసాగించాలని కోరుతూ విజయనగరం జిల్లా హ్యూమన్ రైట్స్ ఫోరమ్ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ బేబీనాయనకి వినతిపత్రం సమర్పించారు. బొబ్బిలి పట్టణం, ఇందిరమ్మ కాలనీలో ఉంటున్న థెరిసా రూరల్ అండ్ అర్బన్ ఎంపవర్మెంట్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీ క్లైవ్ కూపర్ గారు వారి సేవాసంస్థ కార్యాలయం నిర్మించుకొనుటకు ఖాళీ స్థలమును ప్రభుత్వం తరుపున మంజూరు చేయించవలసినదిగా కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

## అవసరమైతే తప్ప ప్రజలు ఎండలో తిరగవద్దు



**రామభద్రపురం, మే 16 మేజర్ న్యూస్:** ప్రస్తుతం ఈ వేసవి కాలంలో ఎండలు మెండుగా ఉండడంతో ప్రజలు అవ సరమైతేనే బయటకు వెళ్లాలని లేకపోతే చల్లని ప్రదేశంలో ఉండాలని వైద్యాధికారి దిలీప్ కుమార్ సూచించారు. స్థానిక పీహెచ్సీలో శుక్రవారం వడదెబ్బకు గురైన రోగులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10లోపు సాయ ంత్రం 3 తరువాత బయటకు వెళ్లాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలని, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ల దగ్గర ఈ ఓఎర్రెస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే ప్రతీనెలా 9వ తేదీన గర్భిణులకు ఆరోగ్య తనిఖీలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉండడంతో జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, దానిపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## "జాతీయ డెంగ్యు దినోత్సవం" ర్యాలీ నిర్వహణ

**– మూడు పద్దతులను పాటించండి**

**– డెంగ్యును ఓడించండి అనే నినాదంతో భారీ ర్యాలీ**

- ఇంటి చుట్టు ప్రక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలుఉన్నాయేమో చూడండి
- అటువంటి నీటి నిల్వలుశుభ్రం చేయండి లేదా తొలగించండి.
- నీరు నిల్వ ఉండే తొట్టెలు , డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచండి.



**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యు దినోత్సవము సందర్భముగా జి.వి.యం.సి సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, డిస్ట్రిక్ట్ మలేరియా సిబ్బంది మరియు జోనల్ మలేరియా సిబ్బంది సంయుక్తముగా కలసి భారి ర్యాలీ నిర్వహించడము జరిగినదని జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి పేర్కొన్నారు. సదరు ర్యాలీ ని రిజినల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్విస్ డాక్టర్. రాధా రాణి జెండా ఊపి ప్రారంభించారు. సదరు ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి కార్యాలయము నుండి ప్రారంభమై బుల్లయ్య కాలేజి పరిసర ప్రాంతాలలో నిర్వహించాడ మైనది. ప్రజలలో డెంగ్యు వ్యాధి గురించి అవగాహనా పెంపొందించడము. నివారణ చర్యలపై దృష్టి పెట్టడము ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గత పది సంవత్సరములా నుండి డెంగ్యు వ్యాధి తగ్గించడములో గణనీయ మైన ప్రగతి ని సాధించింది. రాష్ట్రములో 26 జిల్లాలలో ఐదు జిల్లాలు అనగా కర్నూలు, నంద్యాల, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ జిల్లాలలో డెంగ్యు కేసులు నమోదు అవుచున్నాయన్నారు.

దోమలు ప్రజా ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యు, చికున్ గున్యా, మెదడువాపు, జికా వంటి వ్యాధులు వ్యాప్తిచెందుతాయి.మన ఇల్లు మరియు పరిసారాలలో సాదారణముగా, ఏనాఫిలస్, క్యూలెక్స్, ఏడిస్, మాన్స్ నియా, అర్మిజరిస్ దోమలు పెరుగుతాయి. డెంగ్యు అనేది వైరస్ జ్వరం ఇది ఏడిస్ దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుంది ఈ దోమ ముఖ్యముగా పగటి పూట కుడుతుంది. ఒక్కసారిగా వచ్చే అధిక జ్వరము, కంటి వెనుక నొప్పి, కండరాల నొప్పి, జుట్టు ఊడి పోవడము, చర్మలుపై ఎర్రటి మచ్చలు, డెంగ్యు జ్వర లక్షణాలన్నారు.



దోమలు వ్యాప్తి అరికట్టుటకు తీసుకొను చర్యలు దోమ లాటు రక్షణ కొరకు తీసుకొను చర్యలు ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసారాలను పరిశు భ్రముగావుంచుకొని నీరు నిలువ లేకుండా చూసుకొని, ఫ్రేడే డే డ్రై డే కార్యక్రమమును పాటించి దోమల ఉత్పత్తిని అరికట్టుటలో భాగస్వామ్యములు కావలనని ఈ ర్యాలీ ద్వారా తెలియ పరచడమైనది. ఈ ర్యాలీ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ .పి.జగదీశ్వర రావు, జోనల్ మలేరియా ఆఫీసు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి.ఎస్. ప్రసాద రావు, జిల్లా మలేరియా ఆఫీసర్ ఎం. తులసి, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ లూసి, ఉమన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సమత, పి.ఓ. ఎం.సి.డి. డాక్టర్ హారిక, డిస్ట్రిక్ట్ సర్వేలన్స్ ఆఫీసర్ జగదీష్ ప్రసాద్, డి.ఇ.ఎం.ఓ. బి. నాగేశ్వరరావు, డి.సి.ఎం.ఓ. ఉమావతి, బయాలజిస్ట్ డి. సాంబమూర్తి మొదలగు వారు పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధుడిని

**– రక్షించిన పెందుర్తి పోలీసులు**



**పెందుర్తి, మే 16, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం, చింతలపాలెం గ్రామానికి చెందిన జోనీ సత్యం ( 60) కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురయ్యాడు. తన అల్లుడు, కూతురు, భార్య కలిసి తనను బాధిస్తున్నారని భావించి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ఈ నేపథ్యంలో, బాధితుడు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో 112 ఎమర్జెన్సీ నంబర్‌కు కాల్ చేసి, జంగలపాలెం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ మీద ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. సమాచారం అందుకున్న వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తక్షణమే సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుడిని సమర్థవంతంగా రక్షించి, సురక్షితంగా కిందకి తీసుకొచ్చి పోలీస్ స్టేషన్‌కు రప్పించారు. అనంతరం బాధితుడికి కౌన్సిలింగ్ ఇచ్చి, మానసికంగా ధైర్యం చెప్పి, అతని బంధువులకి అప్పగించారు.

## 53,54 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన నగర మేయరు పీలా శ్రీనివాసరావు



**అక్కయ్యపాలెం, మే 16, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల 53, 54 వార్డులలో నేషనల్ హైవే కు ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్ట్ లలో ప్రజల ఆరోగ్యం, శరీర సౌష్టవం,ఆహ్లాదం కొరకు పార్కుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ లు, జిమ్ ఎక్విప్మెంట్లు, పిల్లల ఆటల కొరకు చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ ల నిర్మాణాల కొరకు జీవీఎంసీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 70 లక్షల రూపాయలు మంజూరు చేసిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి, విష్ణుకుమార్ రాజు, 53 వ వార్డు కార్పొరేటర్ బర?త్ ఆలీ, 54 వ వార్డు ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గ్రీన్ బెల్ట్ లను ఆక్రమణకు గురికాకుండా వాటిని సద్వినియోగం పరుచుకునే క్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం,ఆహ్లాదం కొరకు, పిల్లల ఆటల కొరకు నేషనల్ హైవే లో పార్వతి నగర్ గ్రీన్ బెల్ట్ నందు 20 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ ,జిమ్ ఎక్విప్మెంట్ నిర్మాణం, 19 లక్షల 10 వేల తో జ్యోతి నగర్ గ్రీన్ బెల్ట్ పార్కు అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ నిర్మాణం, 10 లక్షల 60 వేల రూపాయలతో లక్ష్మీ నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ప్లేగ్రౌండ్ ఏర్పాటు నిర్మాణం, అలాగే 20 లక్షల రూపాయలతో వివేకానంద నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ఏర్పాట్లకు నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఈ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా జీవీఎంసీ అధికారులకు ఆదేశించడమైనదని , ఈ అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు పూర్తయిన అనంతరం ప్రజలు ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని మేయర్ తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉత్తరం నియోజకవర్గంలో విశాఖ నగర మేయరు గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినందుకుగాను మేయర్ కు అభినందనలు తెలిపారు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఉత్తరం నియోజకవర్గంలో జీవీఎంసీ మంజూరు చేసేందుకు సహకరించాలని మేయర్ ను కోరారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో జీవీఎంసీ అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు నజీర్, ఉషా కిరణ్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ మెడికల్ ఖర్చులకు వాసుపల్లి చేయూత



**అక్కయ్యపాలెం, మే 16, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో వాలంటరీగా పని చేసిన ఇంటి పెద్దదిక్కు అంగటి శ్రీనివాసరావు ను తీవ్ర అనారోగ్య పరిస్థితి తెలుసుకుని 27వ వార్డు వైసిపి నేతలతో కలిసి వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తక్షణమే సొంత నిధులు రూ.10,000 నగదును అందజేసి భరోసా కల్పించారు. 27వ వార్డు దొండపర్తి నెహ్రూ బజార్ 143 సచివాలయంలో అంగటి శ్రీనివాసరావు, ఆయన భార్య అంగటి పార్వతి దంపతులిద్దరూ వాలంటరీ ఉద్యోగాలు చేస్తూ కుటుంబం పోషించేవారు. కూటమి ప్రభుత్వం తొలగించడంతో ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మరొక చేదు వార్త వారి కుటుంబాన్ని దిక్కుతోచని స్థితిలో నెట్టి వేసింది. కాళ్ల నొప్పులతో ఆసుపత్రికి వెళ్ళగా హిమోక్లిలియా అంతు చెక్కిన వ్యాధి సోకిగా ఫ్యాక్టరీ ఇంజక్షన్ జీవితాంతం ఉపయోగించాలని డాక్టర్లు సూచించారు. ఇద్దరు చిన్నారులతో కుటుంబ పోషణ ఇబ్బంది పడుతూ దిక్కుతోచని పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలిచారు. ఆర్థిక సాయంతో పాటు మెడికల్ కు అవసరమైన సపోర్ట్ అందిస్తానని వారికి ధైర్యం కల్పించారులి. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ వాలంటరీలకు అధికారంలోకి వస్తే జీతాలు డబల్ చేస్తామంటూ దొంగ హామీలు ఇచ్చిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు యువతను తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. అవినీతి రహిత సమాజం కోసం జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చారని, యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిదేనన్నారు. సంక్షేమ ఫలాలు రెట్టింపు చేస్తామని ప్రజలను మోసం చేసి అందలం ఎక్కిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తీరు మార్చుకొని వాలంటరీలకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ససపల రవీంద్ర భారత్,27వ వార్డ్ మాజీ డైరెక్టర్ వైస్సార్సీపీ విశాఖ జిల్లా సెక్రటరీ పద్మనాభం అమ్మాజీ, 27వ వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వర రెడ్డి, సౌత్ sSC సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,మధు రెడ్డి,పిల్లి అజయ్ రెడ్డి,వి టీ కృష్ణ కుమార్,అంగటి కుమార్ ,సాగర్, మౌలేష్, గంగాధర్,రామరాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐఐపీఈ 5వ స్నాతకోత్సవం

**– 51 మంది విద్యార్థులకు పట్టాలు ప్రధానం**

**– బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పీకే బానిక్**

**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(ఐఐపీఈ) 5వ స్నాతకోత్సవం శనివారం విశాఖలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పీకే బానిక్ తెలిపారు. శుక్రవారం ఏయూలోని ఐఐపీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ స్నాతకోత్సవంలో ఇద్దరు పీహెచ్‌డీ స్కాలర్లు, అప్లయిడ్ జియాలజీలో 15 మంది ఎమ్మెస్సీ విద్యార్థులు, పెట్రోలియం ఇంజనీరింగ్ నుంచి 8 మందికి, కెమికల్ ఇంజనీరింగ్ నుంచి 26 మంది సహా మొత్తం 34 మంది బీటెక్ విద్యార్థులతో కలిపి 51 మందికి పట్టాలు ప్రధానం చేయనున్నామని చెప్పారు. అకడమిక్ ఎక్స్‌లెన్స్‌కు సంబంధించి ఒక్కో విభాగం నుంచి ఇద్దరేసి విద్యార్థులకు బంగారు, సిల్వర్ మెడల్స్‌ను ప్రధానం చేస్తామన్నారు. అకడమిక్ ప్రతిభ, ఎక్స్ ట్రా కరిక్యులమ్ ఏక్టివిటీస్ ఆధారంగా ఒక ఉత్తమ విద్యార్థిని ఎంపిక చేసి ప్రతిష్ఠాత్మక రాష్ట్రపతి బంగారు పతకం అందిస్తామని వెల్లడిరచారు. పెట్రోలియం ఇంధన రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి మరో అమ్మాయికి కూడా బంగారు పతకాన్ని అందిస్తామన్నారు. డీన్ ప్రొఫెసర్ కె. విజయ్‌కుమార్ మాట్లాడుతూ స్నాతకోత్సవంలో పలు విశ్వ విద్యాలయాల డైరెక్టర్లు, వైస్ ఛాన్సలర్లు, ఐఐపీఈ సెనేటర్లు, ప్రముఖ అయిల్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఆయిల్ అండ్ గ్యాస్ సంబంధిత రంగాల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ముఖ్య అతిథిగా హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ సీఈఓ అరుణ్ మిశ్రా పాల్గొంటారన్నారు.

## ప్రధాన సెంటర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు, పేరుకుపోయిన చెత్తచెదారం

**-పట్టించుకోని పంచాయితీ అధికారులు.**

**-పలు వ్యాధులు సోకే ప్రమాదం.**

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింహాచలం.**



**డుంబ్రిగుడ, మే 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం డుంబ్రిగుడ అరకు పాడేరు ప్రధాన సెంటర్ రహదారి కి ప్రక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు, డంపింగ్ యాడ్ ల తలపిస్తూ చెత్తాచెదారాలు పేరుకుపోయి ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. సింహా చలం అన్నారు. శుక్రవారం ప్రధాన సెంటర్ వద్ద పేరుకుపోయిన చెత్త చె దారని చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మండల అధికారులు ఉన్నప్పటికీ కూడా మండల కేంద్ర ప్రధాన సెంటర్లోనే డంపింగ్ యార్డ్లతలపిస్తూ చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్నాయన్నారు. నిత్యం మండల అధికారులు ఇదే ప్రథమ సెంటర్లో వస్తూపోతూ ఉంటారని ఈ విషయంపై పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. చెత్త చెదారం చుట్టూ నివాసగృహాలు ఉన్నాయని, దాంతోపాటు కిరాణా దుకాణాలు కూడా ఉన్నాయన్నారు, దీంతో సెంటర్ వద్దకు వచ్చే అనేకమంది గిరిజనులకు ఈ చెత్త చెదారం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ అధికా రులు పట్టించుకోకపోవడం సరికాదు అన్నారు. ప్రస్తుతం వేసవికాలం తో చెత్తాచెదారం వల్ల పలు రోగాల బరిన పడే అవకాశం ఉందన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ల తలపిస్తున్న ఈ చెత్త చెదారాలను పంచాయతీ అధికా రులు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ



**డుంబ్రిగుడ, మే 16, మేజర్‌న్యూస్:** ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ సాధ్యమని మండల వైద్య అధికారి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ప్లెక్సీలతో డుంబ్రిగూడ పురవీధుల గుండా డెంగ్యూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మురుగునీరు నిల్వ లేకుండా చేసినట్లయితే డెంగ్యూ నివారణ చేయవచ్చు అన్నారు. ప్రజల్లో మూడవ నమ్మకాలను తొలగించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని చెప్పారు. ప్రతి గ్రామ పరిసరాలతో పాటు ప్రతి నివాసగృహాల చుట్టూ పాత వస్తువులతో పాటు వ్యర్థ పదార్థాలు లేకుండా జాగ్రత్తపడినట్లయితే సులువుగా డెంగ్యూ నివారణ చేయవచ్చు అని చెప్పారు. ఎవరికైనా ఎటువంటి లక్షణాలున్న తక్షణమే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆశ్రయించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నేలమట్టమైన నివాస గృహాలు.

**- ఆందోళన చెందుతున్న బాధిత గిరిజనులు.**



**డుంబ్రిగుడ, మే 16, మేజర్‌న్యూస్:** మండలంలోని కొర్ర పంచాయితీ గొందివలస గ్రామంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా ఏకధాటిక కురిసిన వర్షానికి తామర్ల. చిన్న పొట్టన్న, గెమ్మెలి. వెంకట్రావు అనే గిరిజనుల రెండు నివాస గృహాలు ఏకధాటిక కురిసిన గాలివానకు నీలమట్టమవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాధిత గిరిజనులు వాపోయారు. గాలివాన వర్షం కారణంగా హఠాత్తుగా గృహాలు నేలమట్టడం కావడం వలన వారి వారి వస్తువులతో పాటు వినియోగించే ఆహార పదార్థాలైన ధాన్యం, తదితర వంటి ఆహార దిన్సులు, వినియోగించే సామ గ్రిలు పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని బాధిత గిరిజనులు అంటున్నారు. ఈ విషయంపై మండల అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు అధికారులకు కోరుతున్నారు.

## దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- దోమలు ప్రజారోగ్యానికి శత్రువులుగా మారాయి**

**: జి కే వీధి వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్**




**చింతపల్లి, మే 16, మేజర్‌న్యూస్:** దోమలు పుట్టకుండా కుట్టకుండా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, గూడెం కొత్త వీధి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు.. జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా చింతపల్లి ఏజెన్సీ లోని జీకే వీధి మండలం రింతాడ సచివాలయం పరిధిలో నీ ఆసరాడ గ్రామంలో సీలేరు సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న వైద్యాధికారులు మాట్లా డారు. దోమలు ప్రజారో గ్యానికి ప్రధాన శత్రువులుగా మారాయని, వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా మూడు పద్ధతులను పాటించాలని ప్రజలకు సూచించారు. ఇందులో పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి అనే నినాదం ఈ ఏడాది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం గా ఉందన్నారు. ఈ నేపథ్యంలో పై విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు.

ఈ మేరకు దోమల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు , జికా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు మన ఇంటి పరిసరాలలో సాధారణంగా అనాఫిలస్, క్యూలెక్స్ , ఈడిస్ ఈజిప్ట్ వంటి దోమలు పెరిగే అవకాశం ఎక్కువ గా ఉంటుందన్నారు. ఏడిస్ దోమ పగటిపూట కుట్టే దోమ అన్నారు. పగటిపూట కుట్టి దోమ కాటు వలన వచ్చే అధికమైన జ్వరం, తలనొప్పి , కంటి వెనుక భాగంలో నొప్పి కండరాల నొప్పులు, చర్మంపై గుండ్రని, ఎర్రని మచ్చలు తదితరవి డెంగు లక్షణాలును కలిగి ఉంటాయ న్నారు. అదేవిధంగా గ్రామాలలో మలేరియా ఇతర వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు.

ఈ మేరకు మలేరియా కేసులు, ఒకటి,లేదా రెండు, వచ్చిన గ్రామంలో, దోమల మందు పిచికారి ఐ ఆర్ ఎస్/ఐ ఎస్ ఎస్ వంటి స్ప్రేయింగ్ కార్యక్రమాలు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

**డెంగ్యూ పై అవగాహన ర్యాలీ:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ,జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు ఏజెన్సీ లోని రింతాడ సచివాలయం పరిధిలోని ఆసరాడ గ్రామంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం పై సీలేరు సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించా రు.డెంగ్యూ వ్యాధి రాకుండా, ఇంటిలో, ఇంటి చుట్టుప్రక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు లేకుండా చూసుకోవా లన్నారు.నీరు నిల్వ ఉండే తొట్టెలు, నీటి ట్యాంకులు, వాటిపై మూతలు పెట్టాలన్నారు.దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాల ని,ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాల ని సూచించారు.దోమల నివాసాలను తొలగించండి- డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ పొందండి., అందరికీ ఆరోగ్యం - అందరి బాధ్యత, చేయి చేయి కలుపుద్దాం- డెంగ్యూ వ్యాధిని అరికడదాం, వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పరి శుభ్రత పాటించి - ఆరోగ్యం గా జీవించండి అంటూ పలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మడప ల సత్య నారాయణ, భాగ్యలక్ష్మీ, సచివాలయం ఏ ఎన్ ఎం.కుమారి, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు , డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే మండిపాటు




**అరకులోయ, మే 16, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం అనంతగిరి మండల రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు.అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ పాలకవర్గ సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యుడు రెవెన్యూ అధికారుల పనితీరు మెరుగ్గా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన రెవిన్యూ అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ,నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు.మండల రెవెన్యూ అధికారుల ప్రవర్తన తీరుతో మండల పరిధిలోని గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు తెలుస్తోందన్నారు.మండల రెవెన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గిరిజన రైతుల పట్టా భూములు ఆక్రమణకు గురవుతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం సరికాదని ఆయన చెప్పారు. భవిష్యత్తులో పనితీరులో మార్పు రాకుంటే శాఖపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదన్నారు.మండలంలోని బీంపోలు పంచాయతీకి చెందిన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్టు తెలిసిందని, ఈ మేరకు ఈ ఆక్రమణల పర్వం పై విచారించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను భూమిలేని గిరిజన రైతులకు పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు.సాగు భూములు లేక అవస్థలు పడుతూ స్థానికంగా నివాసముంటున్న గిరిజన రైతులకు మాత్రమే ప్రభుత్వ భూములు అప్పగించి ఆదుకోవాలని మండల రెవెన్యూ అధికారులను శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం ఆదేశించారు.మండల పరిధిలోగల సర్కారు భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో మండల జెడ్పీటీసీ దీసరి.గంగరాజు, ఎంపీపీ శెట్టి.నీలవేణి, ఎంపీడీవో కుమార్,పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

## 19న పాడేరులో మినీ మహానాడు

**చింతపల్లి/పాడేరు, మే 16, మేజర్‌న్యూస్:** ఈ నెల 19 న పాడేరు లో



జరిగే మిని మహా నాడు కార్యక్రమం ను విజయ వంతం చేయాలనీ, తెలుగు దేశం పార్టీ పాడేరు నియోజక వర్గ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన తరువాత పండగ వాతావరణం లో ఈనెల 27, 28, 29 తేదీలలో ,కడపలో నిర్వహిం చనున్న తొలి మహానాడు సభను విజయ వంతంగా నిర్వహించడానికి, ఆయా నియోజకవర్గంలో మినీ మహానాడు జరపాలని పార్టీ ఆదేశించడం జరిగిందనీ అన్నా రు. ఈ నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీన సోమవారం పాడేరు మండలం కుమ్మరిపుట్టు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఇంటి ప్రాంగణంలో మినీ మహానాడు సభ ఏర్పాటు చేయడం జరుగు తుందని, అన్నారు .ఈ మినీ మహానాడు సభకు పాడేరు నియోజక వర్గం లో ఉన్న రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కమిటీ లు, ,పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఈ మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ ఐదు మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, టిడిపి అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు, నియోజక వర్గ స్థాయి మినీ మహానాడులో పాల్గొని ,పార్టీ నిర్మాణం, నియోజక వర్గ అభివృద్ధి పై అభిప్రాయాలు తెలియజేసి మినీ మహానాడు కార్యక్రమం ను జయప్రదం చేయవలసిందిగా ఆమె కోరారు.

## జాతీయ రహదారిపై కారు బోల్తా నవ దంపతులకు గాయాలు







**నక్కపల్లి, మే 16, మేజర్‌న్యూస్:** మండలం లో జాతీయ రహదారి సారిపల్లి పాలెంలో శుక్రవారం కారు బోల్తా పడ్డ ఘటన లో నవ దంపతులుతో సహా ఆరుగురు కు గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు సహాయంతో వారిని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు క్షతగాత్రులు అనకాపల్లి జిల్లా కసింకోట మండలం నూతగుంటపాలెం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.నవ దంపతులకు గురువారం వివాహం జరిగిన అనంతరం అన్నవరం సత్యనారాయణ స్వామి వ్రతం కి వెళ్లి తిరిగి వస్తుండగా కారు టైరు పంచరు అవ్వడం తో డివైడర్ ను డీక్కొని ప్రమాదానికి గురైందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని బెలూన్ లు సైతం బయటకు రావడం తో ప్రాణ పాయం నుండి బయట పడ్డారు.

## నూతి బంధ గ్రామంలో అవగాహన సదస్సు

**- హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో యువతకు సన్మానం**



**చింతపల్లి, మే 16, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ లోని లంబ సింగి పంచాయతీ నూతి బంద గ్రామంలో నిరుద్యోగ యువకులతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు టి మల్లేష్, జి తిరుపతి బాబు, పి దావీదు తెలిపారు. చింతపల్లి మండలం లంబసింగి పంచా యతీ పరిధిలోని నూతి బంద గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ఆధ్వర్యం లో శుక్రవారం కెరీర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ చదువు పైనే ఏకాగ్రత చూపాలన్నారు.ఏ కోర్స్ తీసుకొని, ఎలా చదవాలో అనే విషయాలపై ముందస్తుగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరు కోగలమని వారు సూచించా రు.అలాగే చిన్న వయసులో పెళ్లిళ్లు చేసు కోరాదని, పెళ్లిళ్లు చేసుకుంటే వాటి అనర్ధాలు పై పూర్తి అవగాహన కలిగి ఉండా లన్నారు. యువత చెడు వ్యస నాలకు బానిస కాకుండా ఉండాలని, ఉన్నత ఆశయాలు కలిగి ,తల్లిదండ్రులకు గ్రామా లకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. అనంతరం గ్రామంలోని యువతను సన్మానించి , గ్రామ యువతకు వాలీబాల్ మరియు నెట్ అందించడం జరిగిందన్నారు. గ్రామంలో ఒంటరి వృద్ధ మహిళలకు 10 మందికి చీరలు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు గ్రామ పెద్దలు, యువత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ



**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** ఇటీవల జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. జనసేన పార్టీ నాయకులు మన్యాల శ్రీనివాస్ సమక్షంలో సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి గుర్తింపు కార్డులు నేరుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ సుదూర ఆలోచనతో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఐడి కార్డులు జారీ చేశారన్నారు. దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 29వ వార్డులో జనసేన పార్టీ సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి నేరుగా వారి వద్దకే చేరుకొని ఐడి కార్డులు ఇస్తున్నామన్నారు. కార్యకర్తల క్షేమమే ధ్యేయంగా తమ అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమానికై గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టారని క్రియా శీలక సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాల్లో ధైర్యం,భరోసా నింపుతున్నారని కొనియాడారు. నిస్వార్ధమైన రాజకీయాలకు పవన్ కళ్యాణ్ ఊపిరి పోస్తు న్నారన్నారు. దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అలుపెరగని పోరాటంతో దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా జనవాణి కార్యక్రమము ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని సూపర్ సిక్స్ హామీలు అమలు దిశగా పనిచేస్తుందని మన్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధురవాడలో వీఎంఆర్‌డీఏ మరో కొత్త గృహ సముదాయం

- **87. 80 ఎకరాల్లో పీపీపీ పద్ధతిలో నిర్మాణం**
- **మెట్రో రైలు ప్రాజెక్టు పనులు ఆరు మాసాల్లో ప్రారంభం**
- **ప్రతిపాదిత ప్రాజెక్టు మెట్రో స్టేషన్‌కు 100 మీటర్ల దూరం**
- **క్రెడాయ్, నెరెడ్కో, అప్రెడా ప్రతినిధులతో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్**

**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** విశాఖ మహా నగర సమీపంలోని అత్యంత వేగంగా విస్తరిస్తున్న మధురవాడలో మరో భారీ ప్రాజెక్టును చేపట్టేందుకు వీఎంఆర్‌డీఏ అడుగులు వేస్తోంది. దాదాపు 87.80 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆధునిక గృహ సముదాయాన్ని నిర్మించబోతున్నట్టు వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, మెట్రో పాలిటన్ కమిషనర్ విశ్వనాధన్‌లు ప్రకటించారు. విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసే దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా శుక్రవారం వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో క్రెడాయ్, నారెడ్కో, అప్రెడా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఈ నూతన ప్రాజెక్టు చర్చకొచ్చింది. మధురవాడలో ఉన్నటువంటి 87.80 ఎకరాల భూమిని ప్రైవేట్ అండ్ పబ్లిక్ పద్ధతిలో సంయుక్తంగా అభివృద్ధి చేసేందుకు గల అవకాశాలను వివరించారు. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగపుర్ నుంచి విశాఖపట్నం వరకు బీచ్ కారిడార్ ను అభివృద్ధి చేసేదిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల కారణంగా, ఇప్పటికే డబల్ డెక్కర్ మోడల్ లో డీపీఆర్ సిద్ధం అయిన విషయాన్ని ప్రస్తావించారు.అలాగే విశాఖ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్ట్ పనులు వచ్చే 3 నుండి 6 నెలల వ్యవధిలో ప్రారంభమై వచ్చే మూడున్నరేళ్ళ కాలంలో పూర్తి అవుతాయని వివరించారు. అలాగే ప్రతిపాదిత భూమి కన్వెన్షన్ సెంటర్లు, హాస్పిటాలిటీ, రెసిడెన్షియల్, కమర్షియల్, ఎంటర్టైన్మెంట్ తదితర నిర్మాణాలకు అనువుగా ఉన్న ప్రదేశమని, మెట్రో స్టేషన్ కు కేవలం 100 మీటర్ల దూరంలోనే ఉందని వివరించారు. పైగా ఈ భూమి నగరంలోని ముఖ్యమైన రహదారులతో అనుసంధానమై ఉండడం కలిసొచ్చే అంశంగా పేర్కొన్నారు. డేటా సిటీ ఆఫ్ సౌత్ కాపులుప్పాడకి 1 కిలో మీటర్ దూరంలో ఉండడం, ఆ సమీపంలోనే ఐటీ సిటీ,భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువలో ఉండడం ఈ భూమికి అదనపు ఆకర్షణగా తెలిపారు. ఈనెల 23న హైదరాబాదులో, 30న బెంగళూరులో ఈ భూమికి సంబంధించి వీఎంఆర్‌డీఏ రోడ్ షో నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు, ప్రణాళికాధికారులు వేంకటేశ్వర రావు, అరుణవల్లి, చామంతి, మౌనిక, క్రెడాయ్, నారెడ్కో, అప్రెడా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెవైఎన్ తోనే మహిళల ఆరోగ్యం పదిలం



**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** ఈ నెల 17,18,తేదీలలో విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో వేవ్స్ -2025 పేరిట గైనకాలజీపై ప్రెసిడెన్షియల్ నేషనల్ కాన్ఫరెన్ జరుగుతున్న నేపథ్యంలో నో యువర్ నంబర్స్(కెవైఎన్) అనేది ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ప్రతిష్టాత్మకమైనదని సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రాధ తెలిపారు. భారతదేశం అంతటా మహిళల్లో బరువు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి మరియు హిమోగ్లోబిన్ స్థాయి గురించి ముఖ్యమైన ఆరోగ్య డేటాను సేకరించడానికి కెవైఎన్ ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఆంధ్రా మెడికల్ కాలేజీలో కెవైఎన్ శిబిరంను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎంఎన్వీ పల్లవి సమావేశ వివరాలు వివరించారు, ఫోగ్సీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ పళనియప్పన్ మాట్లాడుతూ ఒక మహిళ తన ఆరోగ్యాన్ని ఎలా జాగ్రత్తగా చూసుకోవచ్చో వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్. శశిప్రభ మాట్లాడుతూ, నేటికీ తన వద్దకు వచ్చే చాలా మంది రోగులకు వారి ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను నిర్ధారించడానికి మామోగ్రామ్ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అనేక రోగనిర్ధారణ సాధనాలు ఉన్నాయన్నది తెలియదని అన్నారు. ముఖ్య అతిథిగా తూర్పు ప్రాంత నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు సంధ్యారావు పెంధార్కర్ మాట్లాడుతూ మహిళలు సాధారణంగా తమ ఆరోగ్యాన్ని అన్నింటికంటే ఎక్కువగా పదిలంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని చెప్పారు.గౌరవ అతిథులుగా మెరైన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఫైనాన్స్ డైరెక్టర్ సీమా ఆనంద్,అక్రిష్టి మోర్ హాజరయ్యారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ మాట్లాడుతూ. మొత్తం అక్షరాస్యుల్లో 1.5 శాతం మంది మహిళలకు తమ కెవైఎన్ గురించి తెలుసని అన్నారు.ఏఎంసీ గైనకాలజీ హెడ్ డాక్టర్ వాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్‌లుగా డాక్టర్ టి. రాధా, డాక్టర్ కె. సుబ్బరాజు, అధ్యక్షురాలు డాక్టర్ పద్మావతి నాయుడు, ఓజిఎస్‌వి అధ్యక్షురాలు.డాక్టర్ టి. పద్మావతి సైంటిఫిక్ చైర్‌పర్సన్, మరియు వర్క్‌షాప్ చీఫ్ పర్సన్ డాక్టర్ బి.ఎస్. కృష్ణమ్మ.ఈ సదస్సుకు సీనియర్ గైనకాలజిస్టులు డాక్టర్ జిఆర్‌కె రాజు మరియు డాక్టర్ శశిప్రభ పోషకులుగా ఉన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రసూతి, గైనకాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు మరియు ఉపాధ్యాయులు, నగరంలోని అనేక మంది ప్రముఖ గైనకాలజిస్టులు హాజరయ్యారు. దాదాపు 200-250 మంది విద్యార్థులను పరీక్షించి, ఈ ముఖ్యమైన ఆరోగ్య డేటాను సేకరించారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పనిసరి

**- గత చలానాలు తక్షణమే చెల్లించాలి: సి ఐ**



**నరసన్నపేట, మే 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని పోలీసుల బృందం స్థానిక పాత బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, హెల్మెట్ ధరించని వారిని గుర్తించి అపరాధరుసుము విధించారు. ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలని, మైనర్ డ్రైవింగ్ నిర్వహించకూడదని సిఐ విజ్ఞప్తి చేశారు. గతంలో పోలీసుల తనిఖీలలో పట్టుబడ్డ వాహనాల బకాయి చలానాలు మీసేవ కేంద్రాలలో వెంటనే చెల్లించాలని సిఐ శ్రీనివాసరావు సూచించారు. యువత మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదని, సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, సామాజిక బాధ్యతతో మెలగాలని, వేగవంతమైన ప్రయాణం సురక్షితం కాదని, ప్రమాద భరిత వాహన చోదన కుటుంబానికి అమితమైన వేదన కలిగిస్తుందని, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ భద్రత కలిగిన ప్రయాణాన్ని నిర్వహించుకోవాలని ప్రయాణికులకు యువతకు సూచించారు. ఈ తనిఖీలలో పట్టుబడ్డ వాహనాల గత చలానాలు మీసేవ కేంద్రం ద్వారా చెల్లించి వాహనాలను అప్పగించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారిస్తామని సిఐ అన్నారు.